# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 11 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 252 పేజీలు 09 వెల : 6/-


## త్రిశంకు స్వర్గంలో తెలంగాణ మిల్లర్లు..

# పైన పటారం.. లోన లోటారం?

- 12 సంవత్సరాలుగా రైస్ మిల్లర్ల సమస్యలను రాష్ట్ర యూనియన్ పట్టించుకోదు.. ప్రభుత్వం వినిపించుకోదు
- రాష్ట్ర యూనియన్ నాయకులు మిల్లర్లతో సమావేశాలు పెట్టరు
- వారి స్వార్ధ ప్రయోజనాలు వారికేనా??
- యూనియన్ పెద్దలు కుబేరులు.. మిల్లర్లు అప్పులు కట్టలేక పస్తులు
- అన్నదాతలకు ఏ కష్టాలు వచ్చినా మిల్లర్లు బాధ్యతలు వహించాల్సిందే??




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ మిల్లర్ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న తెలంగాణలోని మిల్లర్లకు ఎటువంటి మేలు జరగాలేదన్నది నగ్న సత్యం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం తెలంగాణకు చెందిన 33 జిల్లాల మిల్లర్లు తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ మిల్లర్లకు కష్టాలే తప్ప ఎటువంటి మేలు జరగకపోయినా తెలంగాణ సాధించుకున్నామన్న తృప్తి పొందలేక పోయినా రాష్ట్ర యూనియన్ పెద్దల వ్యవహార శైలి పట్ల అసంతృప్తితో ఉన్నారు. యూనియన్ పెద్దలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కలిగి ఉన్న రైస్ మిల్లర్ల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని అంశాలవారీగా చర్చించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్య పరిష్కారం కోసం వినిపించుకోవడం లేదన్న రైస్ మిల్లర్ల వ్యవస్థ కొట్టుమిట్టాడుతుంది. అతివృష్టి.. అనావృష్టి, అకాల వర్షాలు వడగండ్ల వానలతో అన్నదాతలకు ఎటువంటి కష్టం వచ్చినా సివిల్ సప్లై అధికారులు మిల్లర్లను టార్గెట్ చేస్తారే తప్ప.. మిల్లర్లు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో వారి సమస్యలను వినే అధికారులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో లేరన్నది నగ్నసత్యం. అంతేగాక ప్రతి సీజన్లో అన్నదాతలు పండించిన ధాన్యాలను సేకరించే తరుణాన సివిల్ సప్లై అధికారులు రైతులతో అనుసంధానం పరుస్తూ చర్యలు చేపట్టాల్సిన అధికారులు కంచి చేను వేసిందన్న చందాన వివరించడం, రాష్ట్ర అసోసియేషన్ పెద్దలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం తాపత్రాయపడటం గత 12 సంవత్సరాలుగా కొనసాగిపోతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ధాన్యం టెండర్ల ఆంధ్ర పెట్టుబడిదారులలతే. ప్రభుత్వం సేకరించ తలపెట్టిన 35 లక్షల ధాన్యాన్ని మిల్లర్ల వద్ద నుండి తీసుకొని ఎగుమతి చేసేందుకు థర్డ్ పార్టీ సృష్టించారు. అందరూ భాగంగా సివిల్ సప్లై కమిషనర్ టెండర్ పిలువగా, వైజాగ్‌కు చెందిన కేంద్రీయ బండారు సేకరించాల్సింది. కానీ కేంద్రీయ బండారు వారు భారతీయ అసోసియేట్ ఇళ్లల్లో వద్ద నుండి రూ.2200లకు కొన్నట్లు చేసి కేంద్రీయ బండారు వారు ఎక్స్‌పోర్ట్ ఆరో ఓ ద్వారా పొందిన రూ.700 కోట్ల పై విచారణ జరిపితే మిల్లర్లు, భారతీయ అసోసియేట్, కేంద్రీయ బండార్, సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారుల స్కాం వెలుగు చూడనున్నది. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి లేక నెంబర్.2841/బిల్లింగ్ చార్జెస్/కే ఎం ఎస్/2021. 2022. తేదీ 27.06. 2023 ద్వారా రైస్ మిల్లర్ల వ్యవస్థలో చోటు చేసుకునే ప్రతి అంశంపై ఆయా జిల్లాల సేవిల్ సప్లై అధికారులు చేపట్టాల్సిన, ప్రతి అంశాన్ని పొందుపరుస్తూ జిల్లా సివిల్ సప్లై అధికారులకు సూచనలు జారీ చేసింది. అంతేగాక రిక్వైరీ ఆఫ్ కొని సంచులు విషయంలో 2014 నుండి 2021.2022 వరకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పెద్దలతో చర్చించి ఆదేశాలు జారీ చేసింది. అంతేగాక ప్రతి సీజన్ ముగిసిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ లతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి రైస్ మిల్లువారీగా ధాన్యం సేకరణ, ధాన్యం నిల్వలో, సీఎంఆర్బిఎం డెలివరీ, ప్రతిమిల్లర్ తీసుకున్న గోనెసంచుల లెక్కలు, గోనెసంచుల షార్టేజ్ లెక్కలను తీసి సమగ్ర నివేదికను డిఎం సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఎఫ్ సి దగ్గరున్న బిల్లింగ్ చార్జీలను విడుదల చేసేందుకు పంపించాల్సి ఉంటుంది. ఈ విషయంపై సంవత్సరాలు గడిచిపోతున్న రాష్ట్ర మిలట్స్ అసోసియేషన్ ఎండి సివిల్ సప్లై అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపించకపోవడంతో రాష్ట్రంలోని మూడువేల మిల్లర్ల యజమానులు కోట్లాది రూపాయలను కోల్పోవాల్సిస్తుంది. ఈ విషయం పరిష్కారం కోసం రాష్ట్ర పెద్దలు. రాష్ట్ర ముఖ్యమంత్రితో, పౌర సరఫరాల మంత్రితో, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులతో, చర్చించేందుకు రాష్ట్రంలోని మిల్లర్స్ లతో సమావేశం ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోకపోవడంతో తాము భారీ నష్టాల పాలవుతున్నామని మిల్లర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కస్టోడియన్ చార్జెస్, బిల్లింగ్ చార్జెస్, రా రైస్ డ్రై ఏజ్, తదితర అంశాలు గాక మిల్లరు, ఎఫ్ సి ఐ కు గాని సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఎగుమతి చేసే ఒక కేజీ బియ్యం పై మిల్లర్లకు సుమారు రూ.600 కోట్ల చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ పెద్దలకు పట్టదని వరాలపిస్తున్నారు. గోనెసంచుల వివాదం పరిష్కారం కాకపోవడంతో సుమారు రూ.600 కోట్లు నష్టపోతున్నట్లు ఆ జిల్లాలలోని మిల్లర్లు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. రాష్ట్రంలో రైస్ మిల్లింగ్ వేస్తారో పరోక్ష వేస్తా నిర్వహించబడటంతో ప్రభుత్వంతో పాటు రైస్ మిల్లర్లు భారీగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పెద్దలు వారి స్వార్ధ ప్రయోజనాలు మాని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కలిగి ఉన్న బిల్డింగ్ వ్యవస్థను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని మిల్లర్ల అసోసియేషన్ లు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్

- అదే పేరుతో పోలీసు స్కూళ్లు, స్పోర్ట్ స్కిల్ యూనివర్శిటీ
- హెూంగార్డు నుంచి డిజిపి స్థాయి ఆఫీసర్ల పిల్లలకు పోలీసు స్కూల్‌లో అడ్మిషన్లు
- దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే
- అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది నా బ్రాండ్
- ఆర్మీ స్కూళ్లతో మనం పోటీ పడలేమా?
- స్కిల్ వర్శిటీలో చదివిన వారికి 100% జాబ్స్
- ప్రతి సెగ్మెంట్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్
- వీటి కోసం రూ.11వేల కోట్లు ఖర్చు చేస్తాం
- యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభోత్సవంలో సిఎం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

యంగ్ ఇండియా ఈజ్ మై బ్రాండ్' అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమాన్ని కొందరు తమ బ్రాండ్ గా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని కొం దరు నన్ను అడిగారని యంగ్ ఇండియా ఈజ్ మై బ్రాండ్ అని రేవంత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మం చిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ సమీపంలో నిర్మించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సిఎంకు ఒక బ్రాండ్ ఉందన్నారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రూ.2కిలో బియ్యం అంటే ఎన్టీఆర్ అని, ఐటీ అంటే చంద్రబాబు గుర్తొస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఈరోజు తాను క్రియేట్ చేసిన 'యంగ్ ఇండియా' బ్రాండ్‌ను మహాత్ముడి స్ఫూర్తితో తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, యూనివర్సిటీలో చేరిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని సిఎం చెప్పారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. సౌత్ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 గోల్ మెడల్స్ వచ్చాయని,140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్‌కు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్న స్పోర్ట్ వర్సిటీ సౌత్ కొరియా ఖ్యాతిని పెంచిందన్నారు. తెలంగాణ ప్రతి ఏడాది లక్షా10 వేల ఇంజనీర్లను తయారు చేస్తోందన్నారు. కొందరు ఇంజనీర్లు దరఖాస్తులు కూడా నింపలేకపోతున్నా రన్నారు. త్వరలోయంగ్ ఇండియా స్పోర్ట్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్ అకాడమీ ఏర్పాటు చేస్తామన్నారు. యంగ్ ఇండియా వర్సిటీలో నాలుగేళ్లు చదివితే డిగ్రీ

మిగతా 9లో..

## అంగన్‌వాడీలు

# ఆదర్శంగా నిలవాలి

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలందించడంతోపాటు పరిశుభ్రత, పౌష్టికాహారంలో తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికే ఆదర్శంగా నిలవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గురువారం ఆమె సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. %ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్రం రాష్ట్రాలకు గ్రేడింగ్‌లు ఇచ్చిన విధంగా రాష్ట్రం జిల్లాలకు గ్రేడింగ్‌లు ఇచ్చే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే, అందుకు బాధ్యులైన వారిని బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించారు. అంగన్‌వాడీ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు. కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ కాంతివెస్లీ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-04-2025)maDk_times of varha main (13-2).qxd 4/11/2025 6:56 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా నందిపాట రాజు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నందిపాట రాజు నియమితులయ్యారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు రాజుకు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సమాజంలోని నిరుపేదలకు సొసైటీ ఆధ్వర్యంలో సహాయం అందించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, సభ్యులు అబిద్, జావిద్, చరణ్, చింటూ, కవి రాజ్ లు పాల్గొన్నారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యం..!

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న రకం బియ్యం చెయ్యగా... స్థానిక ఎస్సీ కాలనీలో ఎస్సి కులస్తుల ఆప్యాయతతో పిలువగా సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద ,పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసాగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుస్తారని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల పంపిణీ ఇంతటితో నే ఆగదని, ఇది నిరంతరం రేషన్ కార్డుల జారీ వ్యవస్థ ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వక పోగా... కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేయకపోవడం హేయమైన చర్యగా కమలాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో తెల్ల రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ కొనసాగుతూనే కుటుంబ సభ్యుల వివరాలు కూడా నమోదు ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సబ్బండ కులాల సంక్షేమం కోసం జై భీమ్ అనే నినాదంతో పాటు, రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ సమానత్వం కోసం, కాంగ్రెస్ పార్టీ సంరక్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కల్లబొల్లి మాటలు చెప్పి గత టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి, ప్రాజెక్టుల పేరుతో కోట్ల డబ్బులను దండుకున్న కుటుంబం కెసిఆర్ కుటుంబమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సహకరించి సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి నడవాలని ఆయా పార్టీలో కమలాకర్ సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆవుల భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సుధగని నాగేష్, సీనియర్ నాయకులు దొంగారి నర్సయ్య, గ్రామ అధ్యక్షులు రమేష్, వెంకటియ్య, ఇంద్రిమ్మ కమిటీ సభ్యులు రామచంద్రు, బిక్కు నాయక్ ఉప్పాలయ్య, యూత్ నాయకులు రణధీర్ మాదిగ, జక్కుల మురళీ, బర్తపురం యకాన్న, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్పులో వివక్ష తగదు

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు)

### రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

జిల్లాలో రోజులకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోతల దృష్ట్యా కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చడంలో సింగరేణి అధికారులు వివక్ష చూపడం సరికాదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు)రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏరియాలో సివిక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం యూనియన్ నేత రాయమల్లు అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి ఉపశమన చర్యల్లో భాగంగా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల, పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్మికులు ఎండ వేడికి శరీరాలు డిహైడ్రేషన్ బారిన పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో గత మూడు రోజుల నుండి కార్మికుల పని వేళలు మార్చి కాంట్రాక్టు కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నప్పటికీ ఏరియాలో మాత్రం అధికారులు అమలు చేయడంలో వివక్షను చూపిస్తున్నారని ఆరోపించారు. కొత్తగూడెంలో అమలు చేసినప్పుడు ఇక్కడి అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని, ఏరియాకు ఒక విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సూచించారు. వెంటనే అధికారులు స్పందించి, సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను , పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమేష్, సది, అప్పారావు, వంశీ లు పాల్గొన్నారు.

## అల్లి రాజేందర్ జాతీయ నాయకుడిని ఎదగడం సంతోషకరం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యూఎఫ్) జాతీయ కార్యదర్శి (ఆఫీస్ బేరర్) గా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ చిన్న వయస్సులోనే ఎన్నిక కావడం సంతోషకరమని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి తెలిపారు. గురువారం పట్టణంలోని సింగరేణి సివిల్ విభాగం కార్యాలయంలో సివిల్ విభాగం సిఐటియు శ్రేణులు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం శ్రేణులు సంయుక్త ఆధ్వర్యంలో అల్లి రాజేందర్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి పెట్టి, శుభాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి మాట్లాడుతూ ఏఐసిడబ్ల్యూఎఫ్ 11వ మహాసభలు జారండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించగా, సింగరేణి నుండి తుమ్మల రాజారెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా మంద నరసింహారావు తో పాటు అల్లి రాజేందర్ సైతం జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారని తెలిపారు. అల్లి రాజేందర్ కు సన్మానించిన సివిల్ విభాగం కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ కార్యదర్శి ఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అల్లి రాజేందర్ సమస్యలపై తనకున్న అవగాహన మేరకు అందర్నీ చైతన్య చేయడంలో ఎప్పుడు ముందుంటారని, సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో అందరికీ తెలియజేస్తూ, అదే విధంగా ఒక సాధారణ కార్మికుడిగా తన పని తన చేసుకుంటేనే, సమస్యలపై యాజమాన్యంపై పోరాడుతారని తెలిపారు. రాజేందర్ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఐఎన్టియుసి సివిల్ విభాగం పిట్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు, అల్లి రాజేందర్ కు మంచి అనుబంధం కలదని, యూనియన్ల భేదభావం లేకుండా, ఎవరు ఏది అడిగినా కాదనకుండా సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలని అందరికీ తెలియజేస్తాడని తెలిపారు. అందరితో కలిసి ఉంటూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నాడని, రాజేందర్ విధుల్లో చేరినప్పుడు నుండే కష్టపడి పని చేస్తే మనస్తత్వం కలవాడని, ఆయన వ్యక్తిత్వమే నేడు ఆయనకు సిఐటియు యూనియన్ లో తగిన గుర్తింపు వచ్చిందని అభిప్రాయ పడ్డారు. అనంతరం సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజేందర్ తన దగ్గరికి వచ్చే కార్మికులు కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులనే తేడా లేకుండా అందరితో ఒకే విధంగా ప్రవర్తిస్తూ, కలిసిమెలిసి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగం యూనియన్ గౌరవ అధ్యక్షుడు సత్తయ్య, అధ్యక్షులు బి మహేందర్, ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బి కుమారస్వామి, ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, శంకర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నరసయ్య, కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు.



## కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందజేయాలి

### హెచ్ఎంఎస్ వ్యాఖ్యలు అర్థరహితం

### ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**





సింగరేణి యాజమాన్యం కార్మికులకు నాణ్యమైన పనిముట్లు సరఫరా చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోల్ కటింగ్ డ్రిల్ రాడ్లు వంకరగా వస్తున్నాయని, దీంతో డ్రిల్ చేసే సమయంలో ఇబ్బందిగా ఉందని తెలిపారు. కార్మికులకు నాణ్యమైన డ్రిల్ రాడ్లు, బిట్లు అదేవిధంగా చేతి గ్లౌజులు నాణ్యమైనవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేకే 5 కార్మికులు క్రమశిక్షణతో కష్టపడి పని చేసి106 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారని తెలిపారు. అధికారులు కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, పనిముట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. హెచ్ఎంఎస్ నాయకులు కార్మిక సమస్యలు పట్టించుకోవడంలేదని ఏఐటియుసి పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. ప్రభుత్వాలకు అమ్ముడుపోయిన వారికి కార్మిక సమస్యలు పట్టింపు లేదని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం గెలిచిన అనంతరం 9 నెలల తర్వాత గుర్తింపు పత్రం ఇచ్చారని, గుర్తింపు పత్రం తీసుకున్న నాలుగు నెలల్లోనే రెండు దఫాలుగా డైరెక్టర్ లతో సీఎండీతో చర్చలు జరిపి, డిస్మిస్ కార్మికులకు అవకాశం ఇచ్చిన విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ట్రేడ్ మెన్స్ లకు సూటబుల్ జాబ్ ఇప్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. అదే విధంగా కోలిండియా మాదిరిగా పెర్క్ పై ఐటి యాజమాన్య భరించేలా చేసిన ఘనత ఏఐటీయూసీ కి దక్కుతుందని తెలిపారు. కార్మికులకు సొంత ఇంటి పథకం కోసం ఒప్పందం చేసుకున్న ఘనత ఏఐటీయూసీ దక్కుతుందన్నారు. పదోన్నతులు, ఇంక్రిమెంట్లు ఇప్పించడం లాంటి పనులు హెచ్ఎంఎస్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కార్మికులకు ఏఐటియుసి దగ్గర అవుతుందని జీర్ణించుకోలేక ఏఐటియుసి పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఎంఎస్ నాయకులు నిజంగా కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే కార్మిక సమస్యలపై ఉద్యమాలు, హక్కుల కోసం పోరాటాలు చేయాలని సూచించారు. ఏఐటియుసి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని, కార్మిక వర్గం తిరుగుబాటు చేసే పరిస్థితి హెచ్ఎంఎస్ తెచ్చుకోవద్దన్నారు. గుర్తింపు సంఘంగా కార్మికుల కోసం పోరాడుతున్న ఏఐటీయూసీ సంఘానికి సహకరించాలి గాని విమర్శలు చేయొద్దన్నారు. అనంతరం గని యాజమాన్యంతో సమావేశమై కార్మిక సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, పిట్ కమిటీ సభ్యులు ప్రేమ్ లాల్, మేకల సంతు, ఉదారి శ్రీకాంత్, గుమ్మడి సంపత్, హేమచందు, పంగ చంద్రశేఖర్, తేజ, నక్క స్వర్ణలత, స్రవంతి, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## గిరిజన ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి..!

### రావుల ప్రమోద్ రెడ్డి - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

గిరిజన ఎమ్మెల్యే, విద్యావంతుడు, వైద్యుడు, ప్రజా నాయకుడు, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని రావుల ప్రమోద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ ఉండి పేద కుటుంబంలో జీవిస్తున్నారని వెనుకబడిన ప్రాంతంగా ఉందని అన్నారు. ఈ డోర్నకల్ నియోజకవర్గం నుండి గిరిజనుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కి గిరిజనులు అధిక ఓట్లు వేసి 53 వేల మెజార్టీ పై చిలుకుగా గెలిపించుకున్నారని అన్నారు. ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని అన్నారు. అప్పుడే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తన వైద్య వృత్తితో గత రెండు దశాబ్దాలుగా వైద్య వృత్తిలో అనేకమంది పేద, బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడం జరిగింది. మరియు గిరిజన తండా గూడాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేద గిరిజన బిడ్డలకు అనేక సేవలందించడం జరిగిందన్నారు. రామచంద్రు నాయక్ 2 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి నీకార్సయినా కాంగ్రెస్ కార్యకర్తగా వారు ప్రజలకు సేవలందించారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ అధికారలోకి తీసుకరావాడని అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఇందిరమ్మ రాజ్యం అంటేనే బడుగు బలహీనుల కాంగ్రెస్ పార్టీ అనీ నమ్మి భవిష్యత్తులో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడానికి అనేక రకాలుగా కష్టపడుతున్నారని అన్నారు. అందుకోసం డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి కోరారు.





## శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**





సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వాటికి మరమ్మత్తులు చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్లకు మరమ్మత్తులు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ(బిజెపి)నాయకుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన జిల్లాలోని నస్పూర్ పట్టణం ఆర్కే 6 కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్కే 6 కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. సింగరేణి ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, శాశ్వత డంపింగ్ యార్డ్, సరైన రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం ఇస్తున్న సింగరేణి ప్రాంతం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న క్వార్టర్లకు మరమ్మతులు నిర్వహించాలని కోరుతూ, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల అశోక్ వర్ధన్, సత్రం రమేష్, మిట్టపల్లి మొగిలి, పిట్టల రవి, ఈర్ల సదానందం, కుర్రే చక్రవర్తి, పానుగంటి మధు, మద్ది సుమన్, ఆకుల నరేందర్, కట్కూరి సతీష్, గొల్ల మహేందర్, బుద్దే రాజన్న, బద్రి శ్రీకాంత్, రాగిడి రవి, మామిడి శెట్టి మహేష్, తాడూరి మహేష్, గొల్ల మహేందర్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-04-2025)maDk_times of varha main (13-2).qxd 4/11/2025 6:56 AM Page 3



# జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీం దర్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్ రావులతో కలిసి సిడిపిఓలు, సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం, పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించు కోవాలని పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు విజయలక్ష్మి, రేష్మ, మనోరమ, జిల్లా సమన్వయకర్త రజిత, ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ఐబి చౌరస్తాలో కొనసాగుతున్న డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను మున్సిపల్ కార్పొరేషన్ డిఈ మధుకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఏప్రిల్ 14వ తేదీన డా, బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విగ్రహ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమాజానికి ఎమ్మెల్సీ కవిత బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఢిల్లీలో జరిగిన బీసీ పోరు గర్జన సభ పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే తీసుకొని, బీసీ సమాజానికి ఆమె బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల జరిగిన సమావేశంలో ఎన్నో ఏళ్లుగా బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన సభ విజయాన్ని చూసి ఓర్వలేక, అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి, ఏనాడు బీసీల కోసం పాటుపడకుండా, కనీసం పూలే విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయలేని వారు నేడు అధికారం పోగానే బీసీల పట్ల చూపించే కపట ప్రేమను బీసీ సమాజం గుర్తిస్తుందన్నారు. ఓవైపు బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటూనే, మరోవైపు బీసీ ల కోసం ఏర్పాటు చేసిన సభలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడానికి బీసీ కులాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా కల్వకుంట్ల కవిత తన వైఖరిని మార్చుకొని, బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపి, బీసీ ల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐకెపి సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్కోఫర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య కిట్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకొని, అర్హత సాధించిన 70 మంది గౌడ కులస్తులకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వేసవిలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్ లోని 23వ వార్డు, శ్రీరాంపూర్, ఆర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్లైన్ లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునరుద్దరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల మహాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వ మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అడ్వైజర్, శాస్త్రవేత్త పీ శరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా పర్యావరణం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. ఈసందర్భంగా తొలిసారిగా ఏరియాకు విచ్చేసిన శరత్ కుమార్ ను ఏరియా జిఎం జి దేవేందర్ శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, జిఎం కార్యాలయంలోని అన్ని విభాగాల హెచ్ఓడి లు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తరలింపు పై స్పందించని ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాంగ్రెస్ పార్టీ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే మంచిర్యాల పట్టణంలోని అండాలమ్మ కాలనీలో గల డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 15 నెలలైనా నేటికీ డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పందించడం లేదని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. బిజెపి స్థాపన దివస్ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అండాలమ్మ కాలనీలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ చలో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అండాలమ్మ కాలనీ సమీపంలో గల డంపింగ్ యార్డ్ తో ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. దీంతో స్థానిక ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిజెపి నాయకుడు గాజుల ముకేష్ గౌడ్, మాదవరపు వెంకట రమణారావు, పచ్చ వెంకటేశ్వర్లు, స్వప్న రాణి, బియ్యాల సతీష్ రావు, మెట్టుపల్లి జయరామరావు, వేముల దుర్గాప్రసాద్, బూర్ల చిరంజీవి, తూటి సరస్వతి, నాగుల రాజన్న, ఎల్కపల్లి పవన్ లు పాల్గొన్నారు.

## మేజర్ మీనాక్షి గ్రేస్ చెన్నూర్ కి గర్వకారణం

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన మీనాక్షి గ్రేస్ భారత సైన్యంలో కెప్టెన్ నుండి మేజర్ పదవికి పదోన్నతి పొందడం చెన్నూరు నియోజక వర్గానికే గర్వకారణమని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. తన స్వగృహానికి విచ్చేసిన మీనాక్షి గ్రేస్ ను గురువారం ఆమె నివాసంలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆమె దేశ సేవకు చేసిన కృషి ఎంతో అభినందనీయమని, ప్రతి యువతి ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో యువత భారత సైన్యంలో చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ మీనాక్షి గ్రేస్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలో తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:


జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విద్యార్థులు గురువారం కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు సమ్మక్క ఆధ్వర్యంలో ఫీల్డ్ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు తహసిల్దార్ జోష్న ను పౌరుల హక్కులు, విధుల కొరకు, చట్టాలు, ఎన్నికల నిర్వహణ కొరకు, వివిధ సందేహాలను అడిగి, సమాధానాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఆచరణలో ఎక్కువ అవగాహన చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అల్లం తిరుపతి, విద్యార్థిని విద్యార్థులు, మండల డిప్యూటీ తహశీల్దార్ కల్పన, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## దుర్గం క్రాంతికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన దుర్గం క్రాంతి గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన సందర్భంగా ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని క్రాంతి నివాసంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన దుర్గం సుజాత, రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి 552.5 ర్యాంకు సాధించి, గ్రూప్ 1 ఉద్యోగం సాధించడం హర్షనీయమని తెలిపారు. క్రాంతి ప్రాథమిక విద్యలో తల్లిదండ్రులు కష్టాలను గుర్తించుకొని, మంచిగా చదివి, ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని, పదవ తరగతిలో 9.7 జిపిఏ సాధించి, తిరుపతిలో డిప్లమో మైనింగ్ పూర్తిచేసి, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, 30 వేల రూపాయల ట్యాబ్ అందుకున్నాడని తెలిపారు. అనంతరం సింగరేణిలో ఓవర్ మెన్ గా ఉద్యోగం సాధించి, ఉద్యోగం చేస్తూనే బీటెక్ పూర్తి చేసి, ఎన్నో కష్టాలను భరిస్తూ, నేడు గ్రూప్ 1 సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.



తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు ఉన్నత స్థాయి ఉద్యోగంతో వారికి బహుమతి అందించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాసి రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసాల సంపత్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-04-2025)maDk_times of varha main (13-2).qxd 4/11/2025 6:56 AM Page 4



# శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలనలో రైతులకు కలెక్టర్ హితవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉ ంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ.500లు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుంచి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటవెంటనే నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుంచి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్. శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ పురుషోత్తం నాయక్ తో కలిసి కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత సాధించిన నైపుణ్యత గల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి రక్షణ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంతో 80శాతం ప్రమాదాలను నివారించవచ్చని, గీత కార్మికులు రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిబ్బంది, గీత కార్మికులు పాల్గొన్నారు.

# యువతి,యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి

### సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేర్పుల అనిల్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నిరుద్యోగ యువత తలరాతను మార్చే పథకం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 14.మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేర్పుల అనిల్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి కోసం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు అందజేస్తుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు మధిర నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మహిళలకు 20 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉన్నట్టు తెలిపారు. రేషన్ కార్డు లేని వారు ఇన్కమ్ సర్టిఫికెట్ సమర్పించాలని వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఏప్రిల్ 14 వరకు మాత్రమే అని గుర్తు చేశారు. 5 లక్షల మంది నిరుద్యోగులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి అందేలా ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు. కనుక వెంటనే దరఖాస్తు చేసుకోగలరని ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు చేసిన తరువాత సంబంధిత కాగితాలను మండల ఎంపీడీవో కార్యాలయం నందు అందజేయగలరు.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### దళారులకు ఇచ్చి మోసపోవద్దని సూచన

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ రేణుక చావన్, ఎంపీడీవో రాజేశ్వర్ లతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు దళారుల అమ్మి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎ గంగరాజు , ఆర్ ఐ ప్రదీప్,మాజీ ఎంపీటీసీలు కామిల్లి బాలరాజ్, పత్తి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మని బాలయ్య, నాయకులు లైన్ రమేష్, శ్రీనివాస్, వసుంధర, ఐకెపి సీసీలు వివో ఏలు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.యస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు చింతకాని మండల పార్టీ ఆద్వర్యం లో లచ్చగూడెం గ్రామంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో పూర్తిగా విపలం అయిందని ఆయన పేర్కొన్నారు. హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట పొలాలకు దారి కల్పించండి

### రైతులు కలిసి తహసీల్దార్ రేణుక చావన్‌కి వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని రాధాస్వామి వెనకాల నుండి పంట చేను కు ఉన్న బాటను కబ్జా చేశారని పంట పొలాలకు వెళ్లడానికి దారి లేకుండా చేశారని వందల సంవత్సరాలుగా అదే ఎడ్లబాట గుండా పంటపొలాలకు వెళ్తున్నామని రాధాస్వామి వారు దాని కబ్జా చేయడంతో పంట పొలాలకు వెళ్లే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రేణుక చవాన్ కు ఆ ఏరియా రైతులు వినతి పత్రం అందజేశారుఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ బండ్ల బాటను కబ్జా చేసిన వారిని శిక్షించి రైతులు వందల సంవత్సరాలుగా వెళ్తున్న బండ్లబాటను పంట పొలాల్లోకి వెళ్ళడానికి దారి కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ శివారు రైతులు పాల్గొన్నారు

# ఈనెల 17 నుండి బేతాళ స్వామి జాతర...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలో చారిత్రాత్మకంగా నిర్వహించే భేతాళ స్వామి జాతరను ఈనెల 17 నుండి 19 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని పురపాలక సంఘకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర కమిటీ ప్రతినిధులు తెలిపారు.17 న ఉదయం జాతర ప్రారంభం , సాయంత్రం ఎడ్ల బండ్లను తింపడం జరుగుతుందని, 18 న శుక్రవారం రోజున కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 19న. ముగింపు ఉంటుందని వారు తెలిపారు.జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయనున్నట్లు బేతాళ జాతర కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# బోర్లంలో ఘనంగా మన్నే చిన్న సాయిలు జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గురువారం దళిత సంఘాల నాయకులు తెలంగాణ ఉ ద్యకారులు బోర్లం మన్నె చిన్న సాయిలు బర్త్ డే సందర్భంగా రాష్ట్ర సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సందు ల గంగారాం వారి సంస్థ ఆధ్వర్యంలో బర్త్డే వేడుకలు చేసి శుభాకాంక్షలు తెలిపారు .బాన్స వాడ లోశాలువాతో సన్మానం చేసి కేక్ కటింగ్ చేసిశుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శిబేగరి డాక్టర్ సాయిలు, వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మన్నె సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై గర్భిణీలకు బాలింతలకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చందా నాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం స్త్రీలకు రక్తహీనత పై అంగన్వాడీ టీచర్ గంగలత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి టీచర్ గంగాలత మాట్లాడుతూ పిల్లలకు పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా జీరో నుంచి ఆరు నెల వరకు చిన్న పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటిదని ఆరు నెలల తర్వాత పిల్లలకు పౌష్టికాహారం తినిపించాలని అలాగే గర్భిణీలు బాలింతలు రక్తహీనతతో బాధపడకుండా ఉండడానికి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు



# ఆరు గ్యారంటీలు అమలుపై మాట్లాడే అర్హత టిఆర్ఎస్ లేదు

### చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అబద్దాలను కూడా ఎంతో అందంగా చెప్పి ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారని కూరపాటి కిషోర్ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తూచా తప్పకుండా అమలు చేస్తుందని టిఆర్ఎస్ నాయకులు వార్వలేక, ఓర్చుకోలేక మళ్లీ అధికారంలోకి వస్తమో, రామో, అన్న భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని చెప్పారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ రోజు కూడా పేద ప్రజల కోసం ఆలోచించకుండా టీఆర్ఎస్ నాయకులు వాళ్ల స్వలాభం కోసమే ఆలోచించుకొని వేల కోట్ల అవినీతి చేసి కాలేశ్వరం లీకులు, పేపర్ లీకులు, లిక్కర్ స్కామ్ లు తప్ప, ప్రజల కోసం ఏమి చేయలేదని దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని, దళితులకి మూడు ఎకరాల భూమి ఇస్తాము అని,ఇంటికొక ఉద్యోగం ఇస్తా అని చెప్పి, అధికారంలోకొచ్చి ప్రజలను మోసం చేసి మళ్ళీ మాయ మాటలు చెపుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న పథకాన్ని వివరిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు కోట్ల అప్పుచేసినప్పటికీ వ్యవసాయానికి మరియు గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను, మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం, మహిళలను లక్షాధికారులు చేయాలన్న సంకల్పంతోటి మహిళలకు సాధికారిత కోసం (స్త్రీ శక్తి టీ స్టాల్) నిర్మించారు, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ. మరియు రైతులకి రెండు లక్షలు లోపు ఉన్నా వారికీ రుణమాఫీ అమలు చేసింది అని, విద్యార్థులకు ఏ రాష్ట్రంలోని లేని విధంగా 40%కాస్మాటిక్ మెస్ చార్జీలు పెంచి పిల్లలకు మంచి ఆహారం ఇస్తుందని,తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకి ఏ రాష్ట్రంలో ఇవ్వని సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి వారి కళ్ళల్లో ఆనందం చూస్తుందని, పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లులను కూడా మండలానికి ఒక విలేజ్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని శరవేగంగా పూర్తి చేస్తుందని ఈ విషయాన్ని గుర్తు చేసారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రూప్ వన్, గ్రూపు టు, 56 వేల ఉద్యోగాలని భర్తీ చేసింది అని తెలియజేశారు.మరియు నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద జీవన ఉపాధి కల్పించడం కోసం సుమారు 9000 కోట్ల రూపాయలను కేటాయించి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం అడుగులు వేస్తూ వస్తుంది ఇది వాస్తవమని తెలియజేశారు. పదేళ్లల్లో పేద వారికి ఒక ఇల్లు, ఒక ఉద్యోగం, నోటిఫికేషన్ గానీ డీఎస్సీ గ్రూప్ 1, గాని గ్రూప్ 2 నిర్వహించలేదని అప్పుడున్న ప్రభుత్వాన్ని అడగలేని టీఆర్ఎస్ నాయకులు ఇవాళ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లటం పైశాచిక ఆనందం పొందుతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలలో లబ్ధి పొందుతున్న టీఆర్ఎస్ నాయకుల లిస్ట్ నా దగ్గర ఉందన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేస్తూ ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టుకుంటూ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టుకుంటూ ప్రతి గ్రామం నుండి లింక్ రోడ్లు ఏర్పరచుకుంటూ ఎన్నో వేల కోట్లు వెచ్చించి మధిర నియోజకవర్గాన్ని ఉన్నత స్థానంలో నిలబెడుతూ శాసనసభ్యులను చేస్తున్న అభివృద్ధిని హర్షించాల్సింది పోయి లేనిపోని అబద్దాలు సృష్టించుతూ వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము అని కూరపాటి కిషోర్ అన్నారు .


TIMES OF VARTHA (11-04-2025)maDk_times of varha main (13-2).qxd 4/11/2025 6:56 AM Page 5



# నేడు తొలి మహాత్ముడు జ్యోతి బాపులే జయంతి

**కవి, లెక్చరర్ ఉమా శేశవరావు**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



ఆయన ఒక సంస్కరణ వాదీ,మానవత వాది భారతీయ సమాజంలోని కుల అసమానతలకు వ్యతిరేకంగా జీవిత చరమాంకం వరకు పో రాడిన సంస్కరణ వాదీ.11 ఏప్రిల్ 1827 లో మహారాష్ట్ర లోపూణేలో జన్మించారు .భారతీయ సమాజంలో దోపిడీకి గురైన కులాల విముక్తి కొరకు కృషి చేశాడు.వారికి విద్య ముఖ్యమైనది అని భావించి పూణే లో స్వదేశీ బాలికల పాఠశాల ను ప్రారంభించాడు. సావిత్రిబాయి పూలే కు విద్య ను నేర్పించారు,ఉన్నత కులా లు అడుగు అడుగున ఆటం కాలు కల్గించి తన కుటుంబా న్ని బహిష్కరించమని బలవం తం చేశారు. అతని స్నేహితు లు ఉస్మాన్ షేక్,అతని సోదరి పాతిమా షేక్ సహాయ పడ్డా రు.మహార్ మరియు మాంగ్ వాటి అంటరాని పిల్లల కోసం మూడు పాఠశాలలు ప్రారంభిం చబడ్డాయి 1857 తిరుగుబా టు కారణంగా నిధులు నిలు పు దలతో ,భిన్నాభిప్రాయాలు రావడంతో పాఠశాల కమిటీకి రాజీనామా చేశారు .భార్యాభర్తలు 1848 లో పూణే లోని విశ్రాంబాగ్ వాడాలో మొదటి బాలికల పాఠశాల ను ప్రారం భించారు.వితంతువు వివా హాలను ప్రోత్సహించి 1880 భార్యాభర్తలు శిశు హత్య నివారణ కేంద్రాన్ని నడిపారు. పూలే తన ఇంటిని మరియు నీటి బావిని దోపిడీకి గురైన కులాలకోసంతెరిచాడు.అతని పుస్తకం గులాం గిరి దోపిడీకి గురైన కులాలు అన్ని మానవ హక్కులకు అర్హత కల్గించనం దులకు కృతజ్ఞతలుతెలిపారు. బానిసత్వం అంతం చేయడా నికి తన పుస్తకం గులాం గిరి యూ.ఎస్ కు అంకితంచేయబ డింది కుల వ్యవస్థ పై వేదాలపై దాడి తో ప్రారంభం అయ్యింది 1873 సెప్టెంబర్ 24 లో సత్య శోధక్ స్థాపించి అణగారిన హక్కుల సాధన కోసం స్థాపిం చారు ఈ సమాజంలో ముస్లిం లు బ్రాహ్మణులు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. పూలే సొంత మాలి కులం సభ్యులు ఆర్థిక సహకారం అందించా రు.మనిషిని మహొన్నతుడి గా తీర్చిదిద్దేది ఒక విద్యే అని బ లంగా నమ్మరు.సంఘ సంస్క ర్త కుల వివక్ష పై పోరాడిన యోధుడు,వెనుక బడిన వర్గాల సంక్షేమం కోసం జీవిత చరమాంకం వరకు పోరాటం సల్పిన యోధుడు ఈ రోజు ఆ మహనీయుని సేవలను స్మరిం చు కుంటు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పున రంకితం అవుదాం.

# జిల్లాలో వీడీసీల దౌర్జన్యాలకు తెర పడాలి

**గ్రామాల్లో బడుగు జనాలకు రక్షణ కల్పించాలి**

**తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుస్సాపూర్ శంకర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా వీడీసీ ల దౌర్జనాలకు తెర పడాలని, గతంలో గ్రామాభివృద్ధి కోసం ఏర్పడిన కమిటీలు, ఇప్పుడు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం వంటి కార్యకలాపాల్లో సివిల్, భూ, కుటుంబ తగాదాలను తాము పంచాయితీల పేరుతో పరిష్కరించేందుకు పాల్పడుతున్నారని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుస్సాపూర్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో భేటీ అయిన ఆయన మాట్లాడుతూ.. వీడీసీ ల అరాచకం గురించి కమిషనర్ తో చాలా సేపు చర్చించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధి కమిటీలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం మంచి పరిణామం కాదని, ఎవరైనా మాట వినకపోతే బహిష్కరణలతో భయభ్రాంతులకు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ చట్టాల ప్రకారమే జీవించాలని, ఎవరికైనా సమస్యలుంటే సంబంధిత అధికార శాఖలను సంప్రదించాలి అంతే కానీ గ్రామాభివృద్ధి కమిటీలు చట్టస్థానాన్ని భ్రమింపచేసే ప్రయత్నం చేయకూడదన్నారు. ఇకపై ఇలాంటి చర్యలు, బహిష్కరణలు జరిపిన పక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవ్వరినీ ఉపేక్షించము అని నిన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రకటించడం అభినందనియం అని అన్నారు. పోలీస్ వారు వీడీసీల నుంచి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలని, గ్రామాల్లో బడుగు జనం స్వేచ్ఛగా తమ తమ వృత్తులు చేసుకొనే పరిస్థితులు తేవాలన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు నిజామాబాద్ నగర అధ్యక్షుడు చంద్రకాంత్, రాష్ట్ర నాయకులు చండాలియ నరేందర్ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి సర్కిల్ జీహెచ్‌ఎంసి ఆగడాలపై ఎమ్మెల్యే కృష్ణా రావు ఆగ్రహం

- పక్క సర్కిళ్లలో ఒక న్యాయం, మాకో న్యాయమా..
- లంచం ఇవ్వకుంటే బిల్డింగ్ సీజ్ చేస్తారా..?
- ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



అక్రమ నిర్మాణాలపేరుతో కూకట్ పల్లి నియోజకవర్గంలో యాభైకి పైగా భవనాలను సీజ్ చేసిన విషయమై భవన నిర్మాణదారుల ఆవేదనను ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం జీహెచ్ఎంసి కమిషనర్, అడిషనల్ సీసీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఏమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా కమిషనర్ ను కలవకుండా స్థానిక భవన నిర్మాణ దారులను పంపి కమిషనర్ దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్లారు..అనంతరం ఎంఎల్ఏ స్వయంగా అడిషనల్ సిసిపి ని కలిసి స్థానికంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అనుసరిస్తున్న తీరును వివరించారు. అసమగ్ర విధానాలతో భవన నిర్మాణ దారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఒక్కో సర్కిల్ పరిధిలో ఒక్కో విధానం అమలు చేస్తున్నారని విమర్శించారు. కేపీహెచ్ బి డివిజన్ పక్కన ఉన్న గోకుల్ ప్లాట్స్ లో ఒకరకంగా, బాలాజీనగర్ డివిజన్ పక్కనే ఉన్న అయ్యప్ప సొసైటీ లో ఒకవిధంగా వ్యవహారిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కూకట్ పల్లి నియోజకవర్గంలో మాత్రం ఏకంగా భవనాలను సీజ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కనీసం అనుమతులు కూడా లేకుండా పక్క సర్కిళ్లలో చేపడుతున్న నిర్మాణాలను చూసి చూడకుండా వదిలేస్తున్నారని. కూకట్ పల్లి లో మాత్రం సీజ్ చేస్తున్నారని మండిపడ్డారు. అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణాలను మాత్రమే సీజ్ చేయకుండా అనుమతులు ఉన్న ఫ్లోర్ లను కూడా సీజ్ చేయడం సరికాదన్నారు. అధికారులు జీహెచ్ఎంసి మొత్తానికి ఒకేవిధమైన పద్ధతులను అనుసరించాలని లేకపోతే పెద్దయెత్తున ప్రజలకోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికారులు డబ్బులు తీసుకొని కూడా భవనాలను సీజ్ చేస్తున్నారని. వసూళ్ళకోసం టీమ్ లను ఏర్పాటు చేసుకొని నిర్మాణదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పలువురు భవన నిర్మాణ దారులతో మాట్లాడించి వారి భాదాలను అధికారులకు వివరించారు. వెంటనే స్పందించి భవనాలకు వేసిన సీల్ ను తొలగించాలని కోరారు. అదనపు అంతస్తులకు సీల్ వేసుకున్న ఇబ్బంది లేదని, అనుమతులు ఉన్న వాటిని నిర్మాణదారులు వినియోగించుకునేలా చూడాలని కోరారు.అంతకు ముందు జోనల్ కమిషనర్ కార్యాలయం కు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ దారులతో కలిసి జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి వెళ్లి అక్కడి అధికారులకు సమస్యలను వివరించారు..

# కల్తీ కల్లు కేసులో ఒకరి అరెస్ట్




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని దుర్గి, అంకుల్ ,బీర్కూరు మండలం లోని దామరంచ, గ్రామాల్లో కల్తీకల్లు తాగి పలువురు అవస్థకు గురైన విషయం విధితమే. కాగా ఈ కల్తీ కళ్ళు కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. కేసులో ఏవన్ గా దుర్గి గ్రామానికి చెందిన ఉడతల లక్ష్మ గౌడ్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. మరో ఏడుగురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ వివరించారు.


# బాన్సువాడ డివిజన్‌లో అకాల వర్షం.. తడిసిన ధాన్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. పలుచోట్ల రాళ్లవానపడగా, మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్, పిట్లం, బిచ్కుంద, బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ లలో వర్షం కురిసింది .పలు చోట్ల ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. దీంతో అన్నదాతలు ఆందోళన కు గురయా ్యరు. కొన్నిచోట్ల ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. అకాల వర్షం తో ఎండబెట్టిన ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.


# బిచ్కుందలో వడగండ్ల వాన...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలో మళ్ళీ వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. గురువారం ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం కురిసింది.ఈ వర్షంతో పంట నష్టపోతామని రైతులు వాపోతున్నారు.బిచ్కుంద మండల కేంద్రంలో భారీగా వర్షం కురిసింది.దీంతో ప్రయాణికులు,ప్రజలు,తీవ్ర ఇబ్బందులు పడ్డారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వర్షం కురిసింది.మండల కేంద్రంలో చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు పడ్డారు.వర్షం మరో రెండు రోజులపాటు ఉంటుందని తెలుసుకున్న రైతు లు ఆందోళన చెందుతున్నారు.ఈ వడగళ్ల వాన తో రైతులకు తీవ్ర నష్టం వాటి లే ప్రమాదం ఉంది. రైతులు ముందస్తు జాగ్రత్తగా వడ్లు తడవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బీర్కూర్ నూతన ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎస్.డి మహబూబ్




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల నూతన ఎంపీడీవో ఇన్చార్జిగా ఎస్. డి. మహబూబ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్కూరు మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన కర్తవ్యం నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# రాంపూర్ గడ్డ మాజీ ఎంపిటిసి కుమారుని వేడుకలో పాల్గొన్న పలువురు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ తండాలో గురువారం రోజున మాజీ ఎంపిటిసి హేమ్లా నాయక్ కుమారుడు శ్రీనివాస్ సాడి వేడుకలో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ,మాజి జడ్పీటిసి శంకర్ నాయక్ ,బిఆర్ యస్ మాజి యంపిపి రాదాబలారం నాయక్ ,బిషన్ నాయక్ ,మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ , చందర్ నాయక్ ,రవిందర్ ,మిత్యా ,శంకర్,సంతోష్,సుబాష్,పండిత్,మోతి,రాజేష్ పాల్గొన్నారు

# పిల్లలకు చేతుల శుభ్రత పట్ల అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రాధిక సూచించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యం లో పోషణ్ అభియాన్ కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు. రాకాసిపేట్,ఎల్ బిఎస్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు, గర్భిణి మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లు. గురించి వివరించారు. పిల్లలకు చేతుల శుభ్రత పట్ల అవగాహన కల్పించారు.మహిళా గర్భవతి అని తెలిసిన అప్పటినుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు వారి యొక్క పోషణ గురించి తల్లులకు అవగాహన కల్పించారు గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం నియమాల గురించి వివరించారు.అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, పాల్గోన్నారు.

# వ్యవసాయ రుణాలపై రైతులకు అవగాహన...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందించే సౌకర్యాల పై బోధన్ మండలం మినార్ పల్లి గ్రామంలోని సహకార సంఘం లో అవగాహన కల్పించారు. సంఘ అధ్యక్షులు రవీందర్ బాబు అధ్యక్షతన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. బ్యాంక్ జిఎం లింబద్రి ,మేనేజర్ లక్ష్మీ రైతులకు రుణాల పై అవగాహన కల్పించారు.వార్షిక మిత్ర,బంగారు ఆభరణలపై రుణాలు, డిపాజిట్స్ పై వడ్డీ రేటు గురించి రైతులకు వివరించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
11-04-2025


# ఎల్పీజీ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడానికి నిరసిస్తూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 2014లో యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్యాస్ ధర 400/- పెట్రోల్ లీ. ధర 65/-, డీజిల్ 50/- ఉండిందన్నారు. అయినా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గింపుకై 2014 ఎన్నికల సమయంలో బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు స్మృతి ఇరానీ చీర, గాజులు పంపిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని ఓట్లు దండుకున్నారన్నారు. కానీ గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం 400 గ్యాస్ ధరను వెయ్యి రూపాయలు దాటించిందన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు విపరీతంగా తగ్గినా, పెట్రోల్, డీజిల్ ధరలను సెంచరీ దాటించిందన్నారు. రాష్ట్రాలకు దక్కాల్సిన సెస్సు పన్నును కూడా కేంద్రం దోచుకుంటుందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలే కాకుండా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను 50 శాతం పైగా తగ్గించాలని, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కుల మతాల పేరుతో విద్వేషాలు రగిలించి, ప్రజల్ని విడదీసి, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వ దమననీతిని నిరసించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, టియుసిఐ జిల్లా నాయకుడు విటల్, గంగాధర్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు మహిపాల్, పీఓడబ్ల్యు నాయకులు నర్సక్క, సునంద, అమూల్య, లలిత, సరస్వతి, నాగరాణి, గీత, లహరి, ఫర్జానా, వెంకవ్వ పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో కూలిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు...






టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంలో బోధన్, ఎడపల్లి,ౕ ంజల్, నవీపేట్,వర్ని మండలాల్లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కురిసి బీభత్సం సృష్టించింది. ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం గ్రామంలో గాలితో కూడిన భారీ వర్షానికి విద్యుత్ స్తం బాలు విరిగిపడగా, ట్రాన్స్ఫు ర్మార్లు సైతం కింద పడిపో యాయి. గ్రామంలో కొన్ని చోట్ల కూలిన ట్రాన్స్ఫుర్మార్లు ఇండ్లపై ఒరిగాయి. ముందుగా నే విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ఎలాంటి ప్రమాదా లు చోటుచేసుకోలేదు. అలాగే చెట్లు కూడా విరిగి పడ్డాయి.ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోక పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య లభిస్తుందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.గురువారం బోధన్ మండలం లోని సంఘం,అమీర్ ఆలీ నగర్ ,మినార్ పల్లి గ్రామాలలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో సృజనాత్మకత పెంపొందించే విధంగా విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితే విద్యా వ్యవస్థ బలపడి, సమాజం అభివృద్ధి చెంది, నూతన ఆర్థిక అభివృద్ధికి, సామాజిక అభివృద్ధికి దోహదం అవుతుందని గ్రామస్తులకు వివరించారు.కాగ పిల్లల ను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో సంఘ నాయకులు శంకర్, పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటేష్, విజయ, వెంకట్ లక్ష్మి, స్రవంతి, సంధ్య ,వసుంధర, సుజాత, సుదర్శన్ మరియు గ్రామ పెద్దలు నరేందర్, గ్రామ యువత ఈశ్వర్ ,భాస్కర్ ,మన్సూర్ పాల్గొన్నారు.

# 254 రకాల వస్తువులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరి

### వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి

### తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా బి.ఐ.యస్. స్టాండర్డ్స్ కమిటీల ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




254 రకాల వస్తువులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరి అని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి సూచించారు.గత రెండు రోజుల వినియోగదారుల చైతన్య సదస్సులు నిజామాబాద్ లోని వినాయక నగర్ లో జరిగాయి. రెండు రోజుల చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో వినియోగదారుల అనునిత్యం కొనుగోలు చేస్తున్న వస్తువులు టి.వి లు, కూలర్లు, మోటర్ సైకిల్ లు, కార్లు, గీజర్ లు, ఓవెన్ లు, ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇండ్ల నిర్మాణాల్లో వాడకం సిమెంట్, ఐరన్, బంగారం , వెండి తదితర 254 రకాల వస్తువులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరి చేసిందని తెలిపారు. అయితే నాణ్యతా ప్రమాణాలతో కూడిన వస్తువులు బహిరంగ మార్కెట్లో లభించక పోవడం, వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాల పట్ల అవగాహన లేకపోవడం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విధానాలు అమలు కాకపోవడం వల్ల వినియోగదారులు మోసపోతున్నారని సాంబరాజు చక్రపాణి అన్నారు. కాబట్టి వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ తెలంగాణా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో "జిల్లా స్థాయి బి.ఐ.యస్ స్టాండర్డ్స్ కమిటీ" లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీ జిల్లాకు అధ్యక్షుడు, కార్యదర్శిలుగా 15 సభ్యులుగా జిల్లా కమిటీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను ప్రజల్లో విస్తృత ప్రచారంతో పాటు, అక్రమ వ్యాపారాలపై వినియోగదారుల కమీషన్ల లో ఫిర్యాదు చేయడం, మోసపోయిన వినియోగదారులకు నష్ట పరిహారం ఇప్పించడం ప్రధాన లక్ష్యాలుగా విధులు నిర్వహిస్తుందని తెలిపారు. రెండు రోజుల చైతన్య సదస్సులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, కార్యదర్శులు యాటకర్ల దేవేష్, మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ లతో పాటు మహిళా విభాగం కార్యదర్శి లక్ష్మీ ప్రవళ్ళిక పాల్గొని వివిధ వినియోగదారులు సమస్యలపై పలు సూచనలు చేశారు.

# కుల బహిష్కరణకు పాల్పడిన వీడీసీ పై చర్యలు తీసుకోవాలి

### ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా లోని ఏరుగట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తుల బహిష్కరణకు పాల్పడిన గ్రామాభివృద్ధి కమిటీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ఏరుగట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ, పూజారి శ్రీరామనవమి ఉత్సవంలో భాగంగా కుంకుమార్చనలో పాల్గొన్న గౌడ కులానికి చెందిన మహిళలను పాల్గొనకుండా అవమానపరచడమే కాకుండా గౌడ కులస్తులను గ్రామం నుంచి బహిష్కరించడం జరిగింది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వీడిసి సభ్యులను, పూజారి మీద కేసు నమోదు చేసి వెంటనే విచారణ చేపట్టి నిందితులైన వారిని తక్షణమే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునారావృత్తం కాకుండా గ్రామ గ్రామాన చాటింపుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ధర్మసమాజ్ పార్టీ తరపున కోరారు. అదేవిధంగా ఈ దుశ్చర్యకు పాల్పడిన విడిచి సభ్యులను కఠినంగా శిక్షించి తాళారాంపూర్ గౌడ కులస్తులకు మహిళలకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సుమన్, ప్రేమ్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్, జిల్లా నాయకులు రమేష్, సుభాష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



## బోర్గం (పి) హైస్కూల్ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పిడిఎస్యు ఆధ్వర్యంలో మోపాల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/ మోపాల్

బోర్గం ( పీ) ప్రభుత్వ హైస్కూలు స్థలాన్ని కాపాడి స్కూల్ అవసరాల కోసం వాడాలని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో మోపాల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ బోర్గం ( పి ) లో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ స్థలం సర్వే 586/1 586/2 లో ఉన్న 1 ఎకరం 21 గుంటల భూమి కొందరు కబ్జా చేశారని, గతంలో కబ్జాకు గురైన స్థలంలో ఎమ్మార్వో పేరు మీదే ప్రభుత్వ స్థలం ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా శిక్ష అర్హులని బోర్డు జరిగిందని, బోర్డు తొలగించి మళ్లీ కబ్జా చేశారని అన్నారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రభుత్వ స్థలాలను కాపాడుతుందని విశ్వాసం ప్రజల్లో ఉందని, కావున హైస్కూల్ స్థలం, ప్రభుత్వ స్థలాన్ని సర్వే, విచారణ జరిపి పార్టీ స్థలాన్ని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా ప్రాంగణానికి లేదా ఇతర అవసరాలకు వాడాలని, కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా గతంలో సొంత ఫంక్షన్ హాల్ ( భూమా రెడ్డి కన్వెన్షన్ ) కు ప్రభుత్వ నిధులతో సొంత రోడ్డు నిర్మాణం చేసుకున్నారని, కావున భూమారెడ్డి కన్వెన్షన్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య, పి డి ఎస్ యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, సాయి కిరణ్, నాందేవ్, రాహుల్, అభిషేక పాల్గొన్నారు.

## అమృత్ -2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

### సమీక్ష సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

అమృత్ – 2 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి ఇందూర్ కార్పొరేషన్ కు అమృత్ -2 కింద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు, వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయిన పనులపై సమీక్షా జరిగిందన్నారు. నగరంలో 150 మాన్ హోల్స్ పునః నిర్మాణం చేసినట్లు, 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు, వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు నివేదిక అందజేశారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని, మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగా పూర్తిచేసి ప్రజలకు ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ తిరుపతి, డి ఈ నగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, ఏ ఈ వినావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రేషన్ షాపుల్లో సన్న బియ్యంతో పాటు సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్య అవసరాల సరుకులు సరపర చేయాలి అని సివిల్ సప్లై అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి మాట్లాడుతూ.., రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులలో సన్న బియ్యం అర్హులైన పేద ప్రజలకు ఇస్తున్నారు కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదని, అనేకమంది అర్హులైన పేద ప్రజలు రేషన్ కార్డు లేక చాలా కష్టపడుతున్నారు ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు కానీ ప్రజలకు అవసరమయ్యే 12 రకాల నిత్య అవసరాల సరుకులను, చక్కెర, గోధుమలు, పప్పు, నూనె, కారం, పసుపు, చింతపండు, వంటివి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించడం లేదు కాబట్టి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 12 రకాల నిత్య అవసరాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు సునంద, నరసక్క, లలిత, అమూల్య, నాగరాణి, మహిళలు పాల్గొన్నారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కు మాతృ వియోగం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ మాతృ మూర్తి అనారోగ్యం తో చికిత్స పొందుతు హైదారాబాద్ లో మృతి చెందారు. గురువారం ఆమె మృత దేహాన్ని బోధన్ లోని ఆచంపల్లి అనీస నగర్ లో గల తమ నివాస గృహనికి తీసుకు వచ్చారు.ఎమ్మెల్యే షకీల్ మాతృ మూర్తి మరణించారని తేలవడంతో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయన నివాస గృహానికి తరలి వచ్చారు. బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే లు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ లు మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆయన సతీమణి ఆయేషా ఫాతిమాను పరామర్శించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
11-04-2025



# చేయూతను అందిపుచ్చుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల హితవు
- డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మినీ మోడ్యూల్ క్యాంపు
- పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వివిధ పరిస్థితుల కారణంగా సమాజంలో దుర్భర స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్న వారికి తోడ్పాటుగా నిలిచేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున అందిస్తున్న చేయూతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మినీ మోడ్యూల్ క్యాంపు నిర్వహించారు. దాతల సహకారంతో పలువురికి కుట్టు మెషీన్లు, ప్రభుత్వ బాలికల పాఠశాలలు, డిచ్పల్లి మానవతా సదన్, కస్తూర్బా విద్యాలయాలకు సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తరపున అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను, మెప్మా ఆధ్వర్యంలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, అసంఘటితరంగ కార్మికులు వంటి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి, సమాజంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే జాతీయ న్యాయ సేవా సంస్థ లక్ష్యానికి అనుగుణంగా డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఈ మోడ్యూల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏకకాలంలో 14 వేల మంది విద్యార్థినులు, యువతులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. జిల్లా యంత్రాంగంతో పాటు, అన్ని శాఖలు, అన్ని వర్గాల వారి సహకారంత్, తోడ్పాటుతోనే డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తోడ్పాటును అందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అందించిన సహకారం మరువలేనిదని జిల్లా జడ్జి డీఎల్ఎస్ఏ తరపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ వర్గాల వారికి అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**న్యాయమూర్తిగా ఉంటూ సామాజిక సేవలు నిర్వహించడం గొప్ప విషయం..**
**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., ఎంతగానో పని ఒత్తిడితో కూడుకుని ఉండే విధుల్లో కొనసాగుతున్నప్పటికీ జిల్లా జడ్జి విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.

**పేదరికంగానే పరిగణించబడతాయి.. సిపి సాయి చైతన్య**

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. పేదరికం అంటే కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదని, అందాల్సిన సేవలు అందకపోవడం, విద్య, వైద్య సేవలకు దూరంగా ఉ ఒడడం వంటివి కూడా పేదరికంగానే పరిగణించబడతాయన్నారు. ఈ సందర్భంగా కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు సమకూర్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక ఎల్ఐసి సంస్థ

- ఆపద కాలంలో జీవిత బీమా కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది
- ఎల్ఐసి భువనగిరి బ్రాంచ్ మేనేజర్ ఆర్ బలరాం వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



1st సెప్టెంబర్ 1956లో స్థాపించబడిన ఎల్ఐసిలో 245, భీమా కంపెనీలో ప్రోవిడెంట్ ఫండ్ సొసైటీలు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం విలీనం చేస్తూ జాతీయం చేసింది. ఈ సంస్థ ద్వారా జీవిత బీమా ఆరోగ్య భీమా పెట్టుబడుల నిర్వహణ ఆస్తి నిర్వహణ పెన్షన్ల వంటి వ్యవహారాలను నిర్వహిస్తున్న ఎల్ఐసి సంస్థ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నుముకుగా కొనసాగుతుందని, భువనగిరి బ్రాంచ్ మేనేజర్ ఆర్ బలరాం పేర్కొన్నారు. 2025 బి2026 ఆర్థిక సంవత్సరం పురస్కరించుకొని సమస్త ఉద్యోగస్తులు ఏజెంట్ లో పూజా కార్యక్రమాన్ని కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జీవిత బీమా సంస్థలో పనిచేయటం సిబ్బందికి గర్వకారణం అని అన్నారు. అంతేగాక ఈ సంస్థలో జీవిత బీమా చేసుకున్న వారి వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తుందని వివరించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వచనాలతో, ఈ సంస్థ అభివృద్ధి కోసం తోడ్పడుతున్న ఎల్ఐసి ఏజెంట్లు కష్టపడి మంచి వ్యాపారం చేయాలని, భవనగిరి బ్రాంచ్ ను మొదటి స్థానంలో ఉంచాలని బ్రాంచ్ మేనేజర్ బలరా కోరారు. చేసిన సేవలకు గాను భువనగిరి బ్రాంచ్ మేనేజర్ బలరాం, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావుకు సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ మధుసూదన్ గార్లకు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వర్ రావ్, వెంకటేశం, కృష్ణయ్య, శ్రీనివాస్, శంకర్, ఇందుమతి, మాధురి,వినోద్,వీరయ్య,మౌనిక,లావణ్య,ఏజెంట్ల సంగం అధ్యక్షులు కరకాల సుదర్శన్, వెంకన్న,గద్దె నర్సింహ అబ్బగాని వెంకట్ ,మల్లేశం,అన్నం విరారెడ్డి, వెంకటయ్య,ఆకుల ఆంజనేయులు చంద్రమౌళి,వళ్ళందస్ పరమేష్,బోయిని సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని కల్లు డిపోపై

## ఎక్సైజ్ దాడులు.. అదుపులో ఒకరు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్లో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న కల్లు డిపో పై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు.ఇటీవల కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకొన్న కల్తీ కల్లు ఘటనపై పై ఎక్సైజ్ అధికారులు స్పందించి జిల్లాలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న కల్లు డిపోలపై, కల్లు బట్టీలపై దాడులు ప్రారంభించారు. ఈ క్రమంలో జాన్కంపేట్లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న కల్లు డిపోపై నిజామాబాదు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో గురువారం దాడులు చేపట్టి నిల్వ ఉన్న 350లీటర్ల కల్లును ధ్వంసం చేశారు. అనంతరం కల్లు బట్టి నిర్వాహకునిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొన్నారు.అయితే తాము ఏం తాగాలని అధికారులను జనాలు ప్రశ్నించగా కల్తీ కల్లు బదులు కొబ్బరి నీళ్ళు త్రాగండని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న చెప్పడం కొసమెరుపు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాజన్న,కానిస్టేబుల్ హమీద్, ఉత్తం, శ్యామ్, ఆశన్నలు పాల్గొన్నారు.



# మోర్తాడ్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్/ మోర్తాడ్



మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ తిరుమల, తహశీల్దార్ కృష్ణ, ప్రిన్సిపాల్ ఆర్. స్వప్న తదితరులున్నారు.

# కామ్రేడ్ల పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో పెంపొందాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



భూమి కోసం భుక్తి కోసం దోపిడీ నుంచి విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ల పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో పెంపొందలని న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి వరదయ్య అన్నారు. గురువారం అరుణోదయ వ్యవస్థాపకులు కానూరు వెంకటేశ్వర్లు, శ్రీకాకుళం సాయుధ పోరాట యోధులు పైలా వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులు అర్పించారు. బోధన్ పట్టణం లోని ఏర్పాటుచేసిన సమావేశంలో వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి వరదయ్య మాట్లాడుతూ.. పీడిత ప్రజల కోసం వారి జీవితాలను అంకితం చేశారని అన్నారు. వీరి పోరాట ఫలితంగానే భూ సంస్కరణ చట్టాలు, వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలు వచ్చాయని అన్నారు. అమర వీరులు ఏ ఆశయ సాధన కోసం పోరాడి ప్రాణాలు అర్పించారో వారి బాటలో పయనించి వారి ఆశయాలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు టి. సాయిలు ,రాజ్ కుమార్, సురేష్, వినోద్, సాయా గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా లింబాద్రి, రాఘవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాదు నగరంలోని సందీప్ గార్డెన్స్ లో 2025–26 సంవత్సరానికి గానూ లయన్స్ కబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. లయన్స్రీజియన్ చైర్మెన్ పి. లక్ష్మి నారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్బాయి లింబాద్రి, కార్యదర్శిగా పెట్టిగాడి రాఘవేందర్, కోశాధికారిగా అంకం రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చెన్న రవీంద్రనాథ్ గుప్త, పెట్టిగాడి శ్రీనివాస్,ఎల్.సి.ఎఫ్ కో–ఆర్డినేటర్ గా ఇరుమల శివలింగం, మార్కెటింగ్ చైర్మెన్ గా చింతల గంగాదాస్జీఎస్టీ కో ఆర్డినేటర్ గా దాసరి రాఘవేందర్ లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా డాక్టర్ డీఎల్ఎన్ స్వామి, రావి నేతాజి, గడ్డం రామకృష్ణా రెడ్డి,షేక్ బాషా, డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, గర్దాస్ శంకర్, డాక్టర్ అంకం గణేష్, డాక్టర్ కృష్ణమూర్తి పవార్, కె. వెంకటేష్, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్ ఎన్నికయ్యారు. లయన్స్ సేవలను మరింత విస్తృతపరుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్బాయి లింబాద్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యా శాఖధికారి



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ప్రయివేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తలపడుతున్నాయనడానికి కుర్నాపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూలు నిదర్శనమని ఎడపల్లి మండల విద్యా శాఖధికారి శివలింగ్ గాలప్ప అన్నారు. ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో మంగళవారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం కార్పొరేట్ స్థాయిలో ఉందని, విద్యార్థులచే,చిన్నారులచే నిర్వహించిన ప్రదర్శనలు తారస్థాయిలో ఉన్నాయని అన్నారు.ఇంతటి గొప్ప సక్సెస్ కు కారణం పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషే అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా స్థానికులతో కలిసి హెడ్మాస్టర్ శోభాదేవి, ఉపాధ్యాయులు రమణ, సత్యనారాయణ, శ్రీకాంత్, రవళిలను శాలువాలతో, మెమోంటోలతో ఆయన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, నాయకులు కృష్ణ రెడ్డి,గాంధారి హన్మంత్ రెడ్డి, ఎజాస్ తదితరులున్నారు.

# ప్రజలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్ భారమా..?

## సిఐటియు జిల్లా కార్యదర్శినూర్జహాన్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రజలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్ భారమా అని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆటో తాడు కట్టే లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ బస్టాండ్ వద్ద ఆటోకు తాడు కట్టి చౌరస్తాలో నిరసన వ్యక్తం చాశారు. కేంద్రంలో ఉన్న బిజెపి గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందని అన్నారు. ఇప్పుడు పెరిగిన గ్యాస్ ధరల ఫలితంగా ఒక తెలంగాణ రాష్ట్రం పై 400 కోట్ల భారం పడుతుందనీ అన్నారు. ఒకవైపు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గుతుంటే కూడా ఈ దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం దారుణమని అన్నారు. మహిళలపై గ్యాస్ భారం ఎల్పిజి గ్యాస్ సిలిండర్పై రూ.50 పెంపు సామాన్యుల నెత్తిన భారాలు మోడీ – బీజేపీ రాజనీతి 2014తో పోలిస్తే ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారాల్ ముడి చమురు ధర చాలా తగ్గిందని అన్నారు. మోడీ ప్రభుత్వ నాటకాలను ప్రజలు గమనించాలని కోరారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అదుపు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటోరీ రాములు కృష్ణ, ముజీబ్, కిషన్, పరశురాం సురేందర్, సాయిలు, సయ్యద్ రఫీ ఉద్దీన్, అశ్వక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణికుల సమస్య లపై కూకట్ పల్లి డిపో లో నేడు డయల్ యువర్ డి ఏం..

## శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్ పల్లి పరిధిలోని బస్సు ప్రయాణికుల సమస్య లపై శనివారం డయల్ యువర్ డి ఏం, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కూకట్ పల్లి డిపో మేనేజర్ డి. హరి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. 11/04/2025 న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, ఫోన్ నెంబర్ 9959 226151 కి ఫోన్ చేసి ప్రయాణికుల సమస్య లు, సలహాలు, తెలుపగలరని, డిపో మేనేజర్ డి.హరి పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
11-04-2025


## బాగా చదవండి లక్ష రూపాయలు గెలవండి...

### నిరుపేద విద్యార్థులు కు ఆలివ్ మిఠాయి దొరరాజు అందిస్తున్న సేవలు అభినందనీయం... : ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రతి సంవత్సరం కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్న 10 వ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వారికి ఆలివ్ మిఠాయి దొరరాజు 1 లక్ష రూపాయలు ఎంత మందికి వస్తె అంత మందికి అందించడం జరుగుతుంది..అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతి లో అందించడానికి ...బాగా చదవండి లక్ష రూపాయలు గెలవండి అనే కర పత్రాన్ని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేత ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆలివ్ మిఠాయి దొరరాజు పిల్లల లో ఒక మోటివేషన్ తీసుకువచ్చి వారి భవిష్యత్ కు భరోసా ఇవ్వడమే కాకుండా ప్రతి సంవత్సరం వారి తల్లి తండ్రులతో ఉపాధ్యాయుల తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిలో ఒక నూతన ఉత్సాహం నింపుతున్నారు అని కొనియాడారు...ఈ సందర్భంగా దొర రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి విద్యార్థులు కు ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా నిపుణులు అయిన వారితో విద్యార్థులు కు ఉండే సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపడం... పదవ తరగతి తర్వాత వారు ఎటువంటి కోర్సులు తీసుకోవాలి స్ట్రాటజీ ఏమిటి, టైం మేనేజ్మెంట్ వంటి వాటికి నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి ఆధ్వర్యంలో, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన, ఉపాధ్యక్షులు సామల భాస్కర్ సారథ్యంలో పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు,కార్యవర్గ సభ్యుల తో కలిసి చేనేత మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం వివరాలు ప్రస్తుతం తయారైన చేనేత వస్త్రాలు అమ్ముడు పోక, సరియైన మార్కెట్ సౌకర్యం లేక చేనేత కళాకారులు జీవనం కొనసాగించడం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కళాకారుల దరి చేరకుండా అనేక కండిషన్లతో ఇబ్బందికి గురి అవుచున్నారు. 1. నేతన్న పొదుపు పథకంలో జియో ట్యాగ్ ఉన్న మగ్గంనకు అనుబంధ కళాకారులను ఇద్దరిని తీసుకోవాలి. వెరిఫికేషన్ సమయంలో అనేక కారణాల వలన అందుబాటులో లేని వారిని ఈ యొక్క సంక్షేమ పథకాలు అందకుండా అధికారులు చేస్తున్నారు. ఈ యొక్క నేతన్న పొదుపు పథకానికి జియో ట్యాగ్ ఉండి, దరఖాస్తు చేసుకున్న వారందరినీ అర్హులుగా గుర్తించాలి. నేతన్న పొదుపు పథకంలో జియో ట్యాగ్ ఉన్నవారికి రూ. 1200/- లు, మొదటి అనుబంధ కళాకారునికి రూ. 1000/- లు, రెండవ అనుబంధం కళాకారునికి రూ.800/- లు నేతన్న పొదుపు పథకం వర్తింప చేయాలి. ఒకసారి దరఖాస్తు చేసుకున్న వారిని యధావిధిగా కొనసాగించాలి. ప్రతిసారి దరఖాస్తు చేసుకునే విధానం తీసివేయాలి. 2. జియో ట్యాగ్ మొర్గం గుర్తింపు లేని వారికి నూతన జియో ట్యాగ్ సౌకర్యం కల్పించాలి. 3. జియో ట్యాగ్ ఉన్న చేనేత కళాకారులందరికి అధునాతనమైన స్టాండ్ ఫ్రేమ్ గల మర్గం లకు 90% సబ్సిడీతో అందజేయాలి. 4. ఇండ్లు లేని చేనేత కళాకారులకు అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి. 5. చేనేత కళాకారులు తీసుకున్న వ్యక్తిగత రుణాలు 2 లక్షల రూపాయలు మరియు చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణాలు త్వరితగతిన మాఫీ చేయాలి. లి చేనేత ఋణమాఫీకి సంబంధించి జిల్లా అధికారులు ఏ విధంగా లిస్టును తయారు చేస్తున్నారో తెలియడం లేదు,? చేనేత కళాకారులు తీసుకున్న రెండు లక్షల రూపాయల ఋణాలను అందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలి.లి అని తమరు మా చేనేత కళాకారుల యందు దయతలిచి, మా యొక్క జీవన స్థితిగతులు మెరుగు పడటానికి ఉపయోగపడే విధంగా వీటిని అమలు చేయగలరని కోరారు. ఈయొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు తిరందాసు దశరథ, ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు రచ్చ బుచ్చయ్య, గజం శ్రవణ్, కార్యవర్గ సభ్యులు కోడి శివరాములు, చిలుకూరి రమేష్, గంజి శంకరయ్య, వాసం మహేష్, తడక వెంకటేశ్వర్లు, సామల యాదయ్య, గజం రమేష్, సతీష్, గీత తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష..

### పలువురికి జరిమానా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలుశిక్ష, పలువురికి జరిమానా విధించినట్లు రెంజల్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. బుధవారం రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సాటాపూర్ కు చెందిన అఫ్రోజ్, మహారాష్ట్రవాసి బాలాజీ మోరే లకు రెండు రోజుల జైలుశిక్ష విధించారు.వీరిద్దరినీ స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి 2రోజులు జైలుశిక్ష విధించారు.అలాగే మరికొందరికి రూ.2500 జరిమానా విధించారు. తాగి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారికీ జైలు శిక్షతో పాటు జరిమానాలు పడతాయని ఎస్సై తెలిపారు.

## జిల్లాలో కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాదు జిల్లాలో గురువారం కురిసిన భారీ వర్షానికి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బోధన్ డివిజన్ లోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్, వర్ని మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం మొత్తం నీటి పాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వెంటనే తమ ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని రైతులు వేడుకొంటున్నారు.ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో కురిసిన ఈఅకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు.ఉదయం ఉక్కపోతతో ఎండగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.ఆకాశమంత మేఘావృతమై ఉండడంతో వాతావరణం చల్లగా మారింది. సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, గాలివానతో కూడిన భారీ వర్షం కురిసింది.సుమారు అరగంట పాటు కురిసిన భారీవర్షానికి రైతుల్లో ఆందోళన నెలకొంది. కొంతమంది తమ ధాన్యాన్ని నూర్పిడి చేసి ఆరబెట్టుకోగా ధాన్యం తడిసి ముద్దయింది. మరికొంత మంది రైతులకు సంబంధించిన వరిపంట మరో వారం రోజుల్లో కోతకు రాగా ఈఅకాల వర్షం కారణంగా పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే భాపునగర్ గ్రామంలో వడగండ్లతో కూడిన వర్షం కురిసింది.ఇదిలావుండగా ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనాలు మాత్రం చల్లని వాతావ రణానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి బస్తీ బాటలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బిజెపి బస్తీ బాట (బస్తీ చలో అభియాన్) కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ బస్తీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటించారు, బస్తీ బాట సందర్భంగా శ్రీ శ్రీ నగర్ కు విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు నీ బస్తివాసులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు, అనంతరం బస్తీలో ఉన్న హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు, బస్తీలో ఉన్న (రేషన్ షాప్) ఆహార ధాన్యాల పంపిణీ కేంద్రంని సందర్శించి అక్కడకి వచ్చిన ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వస్తున్న సన్న బియ్యం పంపిణీ చేశారు, జనవరి 1, 2024 నుండి ఐదు సంవత్సరాల పాటు అంత్యోదయ అన్న యోజన 81.35 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని.నెలకు ఒక్కొక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వస్తున్నాయని . దీనికోసం కేంద్ర ప్రభుత్వం భరించే వార్షిక ఆహార సబ్సిడీ సుమారు రూ. 2.13 లక్షల కోట్లు, రాబోయే ఐదు సంవత్సరాలలో ఉచితంగా బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ప్రజలకు అందిస్తూ మొత్తం రూ. 11.80 లక్షల కోట్ల వరకు సబ్సిడీ భారాన్ని ప్రజలకోసం భరిస్తుందని తెలియజేశారు, బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని రాజేశ్వరరావు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం, వాణి నాయుడు, నాగరాజు, అనిల్ ,విజయ్, రాజు, రమేష్, ప్రసాద్ బస్తీ వాసలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు..

### పూలే అంబేడ్కర్ ఆశయ సాధన కొరకై పోరాడుదాం ప్రిన్సిపాల్ సదానందం




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలంకృతం చేశారు. జాతీయ సేవ పథకము ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ఆదేశాల మేరకు మహనీయుల వారోత్సవాల సందర్భంగా బాలికల కళాశాలలో పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాల ను ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా డాక్టర్ డోలి సత్యనారాయణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పుతూ, దేశంలో ఉండే కులాంతర ,వర్ణాంతర వ్యవస్థల కు వ్యతిరేకంగా ఒక నూతన సమాజాన్ని ఏర్పాటు చేయాలని పోరాడిన పూలే బ్రతికున్నంత కాలం సమాజంలోని అసమానతల పైన, అవిద్య పైన, అస్పృశ్యత పైన పోరాటం చేశాడని,ఆ మహనీయుని అడుగుజాడల్లో, ఆశయ సాధనలో నడవాలని, అలాగే భారత దేశంలో పీడిత ప్రజల పక్షాన నాయకత్వం వహించి పూలే వారసుడిగా, చెప్పుకున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ..ఈ దేశంలోని దళిత, బహుజన, శ్రామిక వర్గాల ఆశాజ్యోతిగా, ఈ దేశంలో ఉండే కుల వ్యవస్థ పైన,దోపిడి పైన, అసమానుతులపైన, హక్కుల పైన నిరంతరము పోరాడుతూ రాజ్యాంగ రూపకల్పన చేసి,భవిష్యత్తు తరాలకు దిక్సూచిలా పనిచేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్ల్ మార్క్స్, ఐన్ స్టీన్, న్యూటన్ లతో సమానమైన మేధా సంపత్తి కలిగిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో తన జీవితాన్నే ధారబోశారని కొనియాడారు. వారిరువురి ఆశయాలను తుదికంట కొనసాగించాలని వారి ఆలోచన విధానాన్ని పాఠ్యాంశాలలో చేర్చి భావితరాలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జే స్వాతి తో పాటుగా విశిష్ట అతిథులుగా కౌన్సిలర్ శ్రీ బుజ్జి వెంకన్న,కోట సుధాకర్,బుర్ర గోవర్ధన్, దుప్పటి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు చొప్పరి శ్రీనివాస్,సిబ్బంది శ్రవణ్ కుమార్, భాగ్యలక్ష్మి, పూర్ణిమ,లక్ష్మి, కళావతి, మొదలగువారు పాల్గొన్నారు.

## 13న ట్యాంక్ బండ్ పై జరిగే వక్ఫ్ బచావో మార్చ్‌ను విజయవంతం చేయండి

### టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ, ( తాహెర్)

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎన్డిఏ ప్రభుత్వ మైనార్టీ మనోభావాలను దెబ్బతీసే విధంగా తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను విజయవంతం చేసేందు కు మై డాటర్ ఇతర లౌకికవాదులు వేలాదిగా తరలి రావాలని టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ,( తాహెర్) కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి లౌకికవాది దని వివరించారు.దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వదిలేసి సామరస్యంగా ఉంటున్న జాతుల మధ్య మత విభేదాలు సృష్టించి పబం కట్టుకోవాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం అని ఆయన అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్ర తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని కేవలం ముస్లింలే వ్యతిరేకించడం లేదని, లౌకికవాద ఆవాలు కలిగిన మెజార్టీ హిందూ సోదరు లు కూడా వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆయన తెలిపారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ పార్లమెంట్లో మద్దతు పలికిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజకీయ పతనానికి వక్ఫ్ బిల్లు నాంది పలుకుతుందని జోస్యం చెప్పారు. బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో పాటు లౌకికవాద పార్టీలో, బిజెపి కథనావస్థకు చేరుకునేంతవరకు వీధి పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలకు చైతన్య పరిస్థితిని ఆయన ఒక్కానిచ్చారు.బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు బిల్లు రద్దు కోసం కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పలు కేసులను సుప్రీంకోర్టులో వేసిందని ఆయన గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే బిల్లు పాస్ చేసుకున్నారని దీనిపై మెజార్టీ హిందువులు కూడా వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. వక్ఫ్ బిల్లు అందరి సమస్యఅని దీనిపై కుల మతాలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిల్లు కు వ్యతిరేకంగా ఈనెల 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పెద్ద ఎత్తున వక్ఫ్ మార్చ్ నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## యంత్ర విగ్రహాలకు మహాస్నపన అభిషేకం, కుంకుమార్చన..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో శ్రీ వీరాంజనేయ స్వామి సహిత స్థిర యంత్ర విగ్రహం ప్రతిష్టపన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం యంత్ర విగ్రహాలకు మహాస్నపన అభిషేకం, ఆలయప్రాంగనములో ముత్తయ్ దువలచె, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రాతకాల పూజ, మంటప ఆరాధాన, మూలమంత్ర హెూమాలు, యంత్రమహాస్న అభిషేకం, దాన్యాదివాసం, హారతి మంత్రం పుష్పం నిర్వహించారు.సాయత్రం 5 గంటల నుండి సాయంకాల మంటప ఆరాధన, ఆదివాస హెూమాలు, విశేషహెూమాలు పల పుష్ప శయ్యాదివాసాలు, హారతి మంత్రపుష్పం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన విశేషాలు, నిర్వహణ పున్యఫలం వివరించారు. నేడు శుక్రవారం ఉదయం 9-47 నిమిషాలకు, ఉత్తర పాల్గుణ నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కారాంశ ముహూర్తమున, హంపి పిఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో, శ్రీశ్రీశ్రీ మాదవానంద సారస్వతి స్మామి చేతుల మీదుగాప్రతిష్టపన ఉంటదని ఆలయకమిటి తెలిపింది. బుధవారం గణపతి పూజ గోపూజా ప్రత్యేక కార్యకమాలు నర్సింల సురేష్ శాస్త్రి , నర్సింల రవి శాస్త్రి ఆధ్వర్యములో వేదమంత్రాలతో జరిపించారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.

## మహిళను ఢీకొన్న ఆటో... తీవ్రగాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామశివారులో వాగు వద్ద గురువారం రాత్రి ఓ మహిళను ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి...స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.బాపునగర్ గ్రామ శివారులో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల వాగు బ్రిడ్జి వద్ద నిజామాబాదు నుంచి బోధన్ వైపు వేగంగా వెళుతున్న గుర్తు తెలియని ఓఆటో ముందుగా నడుస్తూ వెళుతున్న గుర్తు తెలియని మహిళను ఢీకొట్టి వెళ్ళిపోయింది.దీంతో కిందపడి తలకు పడి తీవ్ర గాయాలై రక్తస్రావం అయింది.దీంతో హుటాహుటిన స్థానికులు ఆమెను నిజామాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
11-04-2025


# ఎదురులేని ఢిల్లీ

- 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై గెలుపు
- ఛేదనలో కెఎల్ రాహుల్ ధనాధన్
- బెంగళూర్ 163/7, ఢిల్లీ 169/4

**ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎదురు లేదు. ఐపీఎల్18లో క్యాపిటల్స్ వరుసగా నాల్గో మ్యాచ్‌లో విజయం సాధించి, అజేయ జోరు కొనసాగిస్తోంది. కెఎల్ రాహుల్ (93 నాటౌట్), స్టబ్స్ (38 నాటౌట్) మెరుపులతో 164 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 17.5 ఓవర్లలోనే ముగించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు చిన్నస్వామిలో ఇది వరుసగా రెండో ఓటమి.**

బెంగళూర్ : కెఎల్ రాహుల్ (93 నాటౌట్, 53 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగిన కెఎల్ రాహుల్ అదరగొట్టాడు. పవర్‌ప్లేలోనే డుప్లెసిస్ (2), జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ (7), అభిషేక్ పోరెల్ (7) సహా కెప్టెన్ అక్షర్ పటేల్ (15) ఆరంభంలోనే అవుటయ్యారు. 58/4తో ఒత్తిడిలో కూరుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌ను కెఎల్ రాహుల్ ఒక్కడై ఆదుకున్నాడు. ట్రిస్టన్ స్టబ్స్ (38 నాటౌట్, 23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) జతగా ఐదో వికెట్‌కు 111 పరుగులు జోడించి ఆతిథ్య రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు షాక్ ఇచ్చాడు. 55 బంతుల్లోనే 111 పరుగులు పిండుకున్న రాహుల్, స్టబ్స్ మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. మిడిల్ ఓవర్లలో బెంగళూర్ బౌలర్లు లయ తప్పటంతో.. రాహుల్, స్టబ్స్ స్వేచ్ఛగా ఆడారు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 బంతుల్లో అర్థ సెంచరీ బాదిన రాహుల్%ఔ% ఆ తర్వాత టాప్ గేర్‌లోకి వచ్చాడు. మరో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో సెంచరీకి చేరువయ్యాడు. మరో ఎండ్‌లో స్టబ్స్ సైతం చక్కటి సహకారం అందించాడు. దీంతో 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌పై ఘన విజయం సాధించింది. ఐపీఎల్18లో నాలుగు మ్యాచుల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది నాల్గో విజయం కాగా.. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు ఐదు మ్యాచుల్లో ఇది రెండో పరాజయం. ఛేదనలో అజేయ అర్థ సెంచరీ సాధించిన కెఎల్ రాహుల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

### కుల్దీప్ మాయజాలం :

తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులే చేసింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (2/17) మాయ చేయగా.. విప్‌రాజ్ (2/18), మోహిత్ శర్మ (1/10) రాణించారు. టాప్ ఆర్డర్‌లో ఫిల్ సాల్ట్ (37), విరాట్ కోహ్లి (22) ధనాధన్ ఆరంభం అందించారు. తొలి వికెట్‌కు 3.5 ఓవర్లలోనే 61 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత ఆర్‌సీబీ దూకుడు తగ్గింది. పడిక్కల్ (1), లివింగ్‌స్టోన్ (4), జితేశ్ శర్మ (3) నిరాశపరిచారు. పాటిదార్ (25), కృనాల్ (18) సహా టిమ్ డెవిడ్ (37 నాటౌట్) రాణించటంతో బెంగళూర్ 163 పరుగులైనా చేయగల్గింది.



### ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టిక

| జట్టు | మ్యా | వి | ఓ | పా |
|---|---|---|---|---|
| 1 గుజరాత్ | 05 | 04 | 01 | 08 |
| 2 ఢిల్లీ | 04 | 04 | 00 | 08 |
| 3 బెంగళూర్ | 05 | 03 | 02 | 06 |
| 4 పంజాబ్ | 04 | 03 | 01 | 06 |
| 5 లక్నో | 05 | 03 | 02 | 06 |
| 6 కోల్‌కత | 05 | 02 | 03 | 04 |
| 7 రాజస్థాన్ | 05 | 02 | 03 | 04 |
| 8 ముంబయి | 05 | 01 | 04 | 02 |
| 9 చెన్నై | 05 | 01 | 04 | 02 |
| 10 హైదరాబాద్ | 05 | 01 | 04 | 02 |

మ్యా : మ్యాచులు, వి : విజయాలు, ఓ : ఓటములు, పా : పాయింట్లు

## గాయపడ్డ కార్మికునికి ఆర్థిక సాయం

### అందజేసిన తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



రెక్కాడితే గాని డొక్కాడనీ పరిస్థితిలో ఉంటూ బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నా షేక్ హుస్సేన్ బండలు కొట్టే సమయంలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్, రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ కరీం వారిని పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తుర్క కాశ కార్మిక సంఘం అండగా ఉంటుంది అని భరోసా కల్పిస్తూ గాయపడ్డ షేక్ హుస్సేన్ కి తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,రాష్ట్ర కమిటీ నాయకులు కరీం ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మిక సంఘం కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు గాయపడిన హుస్సేన్ కి మెరుగైన చికిత్స అందజేసి వారిని ఆదుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరడం జరిగింది.

## సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ధోని

### గాయంతో సీజన్‌కు రుతురాజ్ దూరం

### సిఎస్‌కె చీఫ్ కోచ్ స్టిఫెన్ ఫ్లెమింగ్

చెన్నై: దిగ్గజ క్రికెటర్, కెప్టెన్ కూల్ ఎం.ఎస్ ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మరోసారి సారథ్య పగ్గాలు చేపట్టనున్నాడు. ఐపీఎల్18లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ బాధ్యతలు ఎం.ఎస్ ధోని తీసుకోనున్నట్టు ఆ జట్టు చీఫ్ కోచ్ స్టిఫెన్ ఫ్లెమింగ్ గురువారం వెల్లడించారు. సూపర్‌కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్, ఫామ్‌లో ఉన్న కీలక బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సీజన్‌కు దూరం అయ్యాడు. 'రుతురాజ్ గైక్వాడ్ సీజన్‌కు దూరమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో గువహటిలో రుతురాజ్ గాయానికి గురయ్యాడు. నొప్పితో బాధపడుతున్న రుతురాజ్‌కు ఎల్బోలో ఎయిర్‌లైన్ ఫ్రాక్చర్ అయ్యిందని ఎంఆర్‌ఐ స్కాన్‌లో తేలింది' అని ఫ్లెమింగ్ తెలిపాడు. చెపాక్ వేదికగా నేడు కోల్‌కత నైట్‌రైడర్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడనుంది. ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఫ్లెమింగ్.. జట్టులోని అన్‌క్యాప్‌డ్ ఆటగాడిని కొత్త కెప్టెన్‌గా ప్రకటించాడు. 'మా జట్టులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ ఎం.ఎస్ ధోని ఉన్నాడు. ఐపీఎల్18లో మిగిలిన మ్యాచులకు అతడు సారథ్యం వహిస్తాడు. ప్రస్తుత పరిస్థితిని ధోని అర్థం చేసుకున్నాడు. సారథ్య పగ్గాలు అందుకునేందుకు ఏమాత్రం వెనుకాడలేదు' అని ఫ్లెమింగ్ అన్నాడు. సీజన్‌లో ఐదు మ్యాచులు ఆడిన చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగింట పరాజయం పాలైంది.

## యంగ్ ఇండియా నా బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)..

సర్టిఫికెట్ వస్తుందని, స్కిల్ వర్శిటీలో చదివిన వారికే 100 శాతం ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రతి సెగ్మెంట్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. వీటి కోసం రూ.11.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగంలోనే చిన్న అస్పష్టత ఉందని, రాష్ట్రంలో 29,500 ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయని, అందులో 18 లక్షల 50 వేల విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం : యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రతి పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమయ్యిందని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సైనిక్ స్కూళ్లకు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చిదిద్దాలని ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సిఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీసు స్కూళ్ల ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు. పోలీసు స్కూళ్ల కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని అందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పోలీస్ శాఖతో తనకు అత్యంత అనుబంధం ఉందని ఆయన తెలిపారు. పోలీసుల పిల్లలకు మెరుగైన విద్య అందిస్తామని, హెూంగార్డు నుంచి డిజిపి వరకు పోలీస్ పిల్లలను యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో జాయిన్ చేయాలని ఆయన సూచించారు. ఆర్మీ స్కూళ్లతో మనం పోటీ పడాలని సిఎం రేవంత్ అన్నారు. నాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ, అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలకు ఏమీ అవసరమో ఆ ప్రణాళికలు సిద్ధం చేయడమే తమ ప్రాధాన్యతగా ఆయన పేర్కొన్నారు. కొందరు తీసుకునే నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని ఆయన తెలిపారు.

## సూర్య ఉదయం తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ముందడి

### విశిష్ట అతిథి. దర్గా చిన్న గౌడ్ గోల్డ్ మాన్...

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి:


ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తూ ప్రజా ఆదరణ పొందిన సూర్య ఉదయం తెలుగు దినపత్రిక అని కెపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కూకట్ పల్లి కెపిహెచ్ బి 9వ ఫేసులో నూతన సూర్య ఉదయం తెలుగు దినపత్రిక ఎస్ఎస్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ కార్యాలయాన్ని కేపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నా సూర్య ఉదయం తెలుగు దినపత్రిక ఎడిటర్ భాష కు ప్రాపర్టీ మేనేజ్మెంట్ డైరెక్టర్స్ సయ్యద్ తాజుద్దీన్ భాషా కు శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక రంగంలో తనకంటూ ఒక మంచి పేరును ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు సూర్య ఉదయం పత్రికల్లో ప్రచురించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అదే విదంగా ఎస్ ఎస్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ లో కూడా తనకంటూ ఒక మంచి స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని, ఎలాంటి సహక సహాయ సహకారాలు కావాలన్నా నన్ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అనంతరం దర్గా చిన్న గౌడ్ గోల్డ్ మెన్ విశిష్ట అతిథిగా పాల్గొని కార్యాలయం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రిక రంగంలో ఏ విధంగా అయితే పేరు తెచ్చుకున్నారు. ఎస్ఎస్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ లో కూడా ఒక మంచి పేరును ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజకీయ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకు ఆప్తులకు మిత్రులకు సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ భాష కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సత్తార్, కట్ట నర్సింగ్ రావు, విలేకరులు నజీర్, రెహమాన్, ప్రసాద్, శ్యామ్ సుందర్, సాయి, వసంత్ కుమార్, వేణు, సాగర్ ,తెలంగాణ ఉద్యమకారుడు గాయకుడు దరువు అంజన్న, పేటరాజా, క్రాంతి కుమార్, సునీల్ కుమార్, బాలకృష్ణ, సద్దాం హుస్సేన్, జి ఎల్ ఎన్ రెడ్డి, కోటేశ్వరరావు, రమేష్, ఆర్కే చౌదరి, సంజయ్, సందీప్, సాయి, ఉపేంద్ర, రాము గౌడ్, సుధాకర్, వేణు, నానా షేర్, బోరబండ భాను, రవి, వెంకటేష్, పాల్గొన్నారు..



## తీహార్ జైలుకు రాణా..
## ప్రత్యేక విమానంలో యుఎస్ నుంచి రాణా తరలింపు

### గట్టి బందోబస్తు మధ్య పాలం విమానాశ్రయంలో దిగిన విమానం

### కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలుకు ఎట్టకేలకు చిక్కిన ముంబై పేలుళ్ల కుట్రదారుడు



**న్యూఢిల్లీ :** ముంబై ఉగ్రదాడుల కేసు నిందితుడు తహవూర్ హుస్సేన్ రాణాను దేశానికి తీసుకువచ్చే ప్రక్రియ పూర్తయింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. రాణాను విజయవంతంగా భారత్‌కు తీసుకువచ్చామని , అరెస్టు చేసి, తీహార్ జైలుకు ముందుగా తరలించామని ఎన్ఐఎ తెలిపింది. జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా రాణాను ఎన్ఐఎ కోర్టులో హాజరుపర్చారు. తీహార్ జైలులోని హై సెక్యూరిటీ విభాగంలోనే ఇకపై ఆయన వి చారణ జరుగుతుంది. ఇక ఆయనపై సమగ్ర విచారణకు రంగం సిద్ధం అయింది. 2008 నాటి ముంబై నరమేథం ఘటనలో ఇప్పుడు దర్యాప్తు సంస్థలు నిర్ణీత లక్ష్యం చేరుకున్నాయని ఎటువంటి ప్రతిబంధకాలు తలెత్తలేదని ప్రకటనలో వివరించారు. అమెరికాలో ఉంటున్న రాణాను చట్టపరమైన అవరోధాలు తొలిగిన తరువాత ప్రత్యేక విమానంలో ఇక్కడి పాలంవిమానాశ్రయానికి తీసుకువచ్చారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీసుకువెళ్లారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవ ఫలితం ఇది. ఈ విషయంలో తమతో పాటు అమెరికాకు చెందిన న్యాయశాఖ, యుఎస్ స్కై మార్షల్, ఇతర దర్యాప్తు సంస్థలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. అమెరికా ఉన్నతాధికారులు కూడా తగు విధంగా స్పందించారు.మొత్తం మీద ఆపరేషన్ సక్సెస్ , ఇక విచారణ పరిధి ఉందని తెలిపారు. ఢిల్లీలో రాణాను ముందుగా ఎక్కడికి తరలిస్తారనేది ఎన్ఐఎ కానీ ఇతర సంస్థలు కానీ వెల్లడించలేదు. రాణా ఢిల్లీకి చేరుకున్నాడని తెలియగానే స్థానిక పాటియాలా కోర్టు వద్ద హడావిడి నెలకొంది. సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక పిపి నరేందర్ మాన్ ఎన్ఐఎ తరఫున వాదన విన్పించేందుకు న్యాయస్థానానికి వచ్చారు. పాటియాల కోర్టు వద్ద విలేకరులను పోలీసు బలగాలు అనుమతించలేదు. కనీసం ఫోటోలు కూడా తీసుకోనివ్వలేదు.

### ప్రధాని మోడీ దౌత్యం ..ట్రంప్ ప్రకటన

ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు రాణా తరలింపు , అప్పగింత విషయాన్ని ట్రంప్ వద్ద ప్రస్తావించారు. తరువాత ఈ విషయంపై కదలిక ఏర్పడింది.ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో రాణా అప్పగింతకు తాము అంగీకరిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనితో ఆయన భారత్ రప్పింత ఏర్పాట్లు జరిగాయి. అమెరికా, ఇండియా సంబంధిత నేరస్తుల తరలింపు చట్టం పరిధిలో భాగంగా రాణా తరలింపు జరిగింది. అప్పటివరకూ లాస్ ఏంజెల్స్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న రాణాను తరలించారు. భారత్‌లో చట్ట ప్రక్రియను ఎదుర్కొనేందుకు రాణాను భారత్‌కు అప్పగిస్తున్నామని అప్పట్లో ట్రంప్ తెలిపారు. ఈ పరిణామం మోడీ దౌత్య విజయంగా మారింది. తనను భారత్‌కు అప్పగించరాదని న్యాయపరంగా న్న అవకాశాలన్నింటిని రాణా వాడుకున్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశారు. అయితే అన్ని కూడా తిరస్కరణకు గురయ్యాయి.

### లష్కరే, హర్కతుల్‌తో లింక్‌లు

రాణాకు నిషేధిత లష్కరే తోయిబా, హర్కతుల్ జిహాదీ ఇస్లామీ నేత అయిన డేవిడ్ కోల్‌మెన్ హెడ్లీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. లష్కరే, హర్కతుల్ సంస్థలను భారతదేశం ఉగ్రవాద సంస్థలుగా నిర్ధారించింది. ముంబై ఉగ్రవాద దాడులలో మొత్తం 166 మంది దుర్మరణం చెందారు. వీరిలో అమెరికా, బ్రిటన్ , ఇజ్రాయెల్ జాతీయులు కూడా ఉన్నారు. అప్పట్లో ఈ ఉగ్రదాడి భయానక ఘటనగా మారింది. 10 మంది పాకిస్థానీ జాతీయులతో కూడిన ఉగ్రవాదుల బృందం జనవాసాలను టార్గెట్ చేసుకుని దాడులకు దిగింది. ఇందులో రాణా కూడా ఉన్నారు. రాణా పాకిస్థానీ జాతీయుడు అని భారత దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే ఇప్పుడు రాణా తరలింపు నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. రాణాతో తమకు సంబంధం లేదని, అంతకు ముందెప్పుడో ఆయన పౌరుడు కావచ్చు. అయితే ఆయన కెనడాకు వెళ్లాడు. తిరిగి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఇక పాకిస్థానీ పాస్‌పోర్టు ఆయనకు ఉందనే విషయంపై స్పందిస్తూ ఇది అధికారిక పాస్‌పోర్టు కాదని, ఇక దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదని పాక్ విదేశాంగశాఖ గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. అయితే రాణా గతంలో పాకిస్థాన్ సైన్యం వైద్య విభాగంలో పనిచేశాడు. 1990లో గుట్టుచప్పుడు కాకుండా కెనడాకు తరలివెళ్లాడు. అక్కడ సొంతంగా కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేసుకున్నాడు. తరువాత అమెరికాలోని చికాగోకు వెళ్లి తమ కార్యకలాపాలు సాగించారని నిర్థారణ అయింది. వీసా కన్సల్టెన్సీ సంస్థ ద్వారానే రాణా అప్పట్లో కీలక ఉగ్రవాది రాణా భారత్‌లో ఉగ్రదాడులు నిర్వహించుకునేందుకు వెన్నుదన్నుగా నిలిచాడు. భారత్‌లో పలు చోట్ల తమ దాడులకు రాణా మారువేషాలలో భారత్‌లో పర్యటించారు. ఉత్తరప్రదేశ్‌లోని హపూర్, ఆగ్రా, ఢిల్లీ, కొచ్చి , అహ్మదాబాద్, ముంబైలలో పర్యటించి దాడికి అనువైన కేంద్రంగా వాణిజ్య రాజధాని ముంబైని ఎంచుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి

. భార్య సమ్రాజ్ రాణా అక్తర్‌తో కలిసి 2008లోనే ఆయన భారత్‌లో పర్యటించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలోనే అతి తెలివిగా తన దాడులకు వ్యూహరచన చేసుకున్నాడు. ఈ పనిలో ఆయనకు పాకిస్థాన్ తోడ్పాటు అందించింది. ఇక రాణా విచారణ ఎక్కడ జరుగుతుందనేది స్పష్టం కాలేదు. ఎన్ఐఎ కోర్టు పరిధిలోనే జరుగుతుందని భావించారు. కానీ ప్రత్యేక సెల్ ఏర్పాటు కానుందనే వార్తలు వెలువడ్డాయి. రాణా సంబంధిత పాస్‌పోర్టులు ఇతర కీలక పత్రాల సమగ్ర పరిశీలన జరుగుతుంది. ఇక విచారణ తరువాత ప్రత్యేకించి పాకిస్తాన్ నుంచి అందిన సాయం విషయంపై ఆరా తీస్తారు.రాణా పాకిస్థాన్‌లోని పంజాబ్‌లోని చిచావత్నిలో 1961 జనవరిలో జన్మించారు, వృత్తిరీత్యా వైద్యుడు. కెనడా పౌరసత్వం కూడా పొందాడు. తరువాత ఎక్కువగా చికాగోలో నివసించేవాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999